



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

శుక్రవారం 12 డిసెంబర్ 2025

పేజీలు - 08


## నీటి భద్రతతోనే
# దేశ భవిష్యత్తు

**జిల్లాలో సమర్థవంతమైన నీటి భద్రతకు ప్రణాళికలు**

**ఢిల్లీ లో 10వ ఇండియా వాటర్ ఇంపాక్ట్ సమ్మిట్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి**

**జిల్లా వాటర్ గవర్నెన్స్ కమిటీ, జిల్లా పిఎమ్‌యుని ఏర్పాటు చేయాలని సూచన**



**కడప బ్యూరో, మేజర్‌న్యూస్ :** నీటి భద్రతతోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని ఇందుకు జిల్లాలో సమర్థ వంతమైన నీటి భద్రత, సంరక్షణ, నిర్వహణకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. గురువారం ఢిల్లీలో ఐఐటి ఢిల్లీ, నీతి ఆయోగ్ వారు సంయుక్తంగా నిర్వహించిన ఇండియా వాటర్ ఇంపాక్ట్ సమ్మిట్‌లో జిల్లా రివర్ మేనేజ్‌మెంట్ ప్లాన్ ఫ్రేమ్ వర్క్ కింద జిల్లా స్థాయి నీటి నిర్వహణ పై ప్యానలిస్ట్‌గా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి సదస్సులో మాట్లాడుతూ జిల్లాలో దీర్ఘకాలిక నీటి భద్రత కోసం నాలుగు పద్ధతులను వివరించారు. వర్షపు నీటిని సంరక్షించడం, నదుల ప్రవాహ నిర్వహణను మెరుగుపరచడం, భూగర్భజలాల నీటి మట్టాన్ని పెంచడం, ప్రణాళిక బద్ధంగా జలాశయాల నీటి నిర్వహణ, సమర్థవంతమైన నదీ పరీవాహక నిర్వహణ కోసం పంటలు పర్యావరణ వ్యవస్థ లకు తేమ నిలుపుదల శాతాన్ని ..మిగతా 2పేజీలో

## మేయర్‌గా పాకా సురేష్
# ప్రమాణ స్వీకారం



**భారీ బందోబస్తు ఏర్పాటుచేసిన పోలీసులు**

**9వ డివిజన్ కార్పొరేటర్ గైహాజర్**

కడప క్రైమ్ మేజర్‌న్యూస్:

**ఉత్కంఠ భరితంగా సాగిన కడప నగరపాలక సంస్థ కొత్త మేయర్ ఎన్నిక గురువారం పోలీసుల భారీ బందోబస్తు నడుమ కొనసాగింది. నాలుగు నెలల మేయర్ పదవిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవడంతో ఆ పార్టీలో రాజకీయ వేడి పెరిగి గతంలో మేయర్ గా ఉన్న సురేష్ బాబును అవినీతి ఆరోపణలతో రాష్ట్ర ప్రభుత్వం తొలగించిన విషయం విధితమే.**

అనంతరం వైకాపాలో ఆరోజు నుండి మేయర్ పదవి కోసం ఆశావాహులు పెరిగిన 47వ డివిజన్ కార్పొరేటర్ గా కొనసాగుతున్న పాక సురేష్ మాత్రం మేయర్ పదవిని దక్కించుకునేందుకు రాష్ట్రస్థాయిలో పావులు కదిపి, ఎటువంటి అడ్డంకులు లేకుండా చేసుకోవడమే కాకుండా ఎంపీ అవినాష్ రెడ్డికి కలిసి తాను రాజకీయంగా భవిష్యత్తులో ఎదగాలంటే తప్పక సహాయం చేయాలని కోరడమే కాక కడపనగర కార్పొరేటర్‌లను నాయకులను ఏకతాటిపైకి తీసుకురావాలని విన్నవించుకోవడంతో ఆ మార్గం సుగమం అయింది. అంతే కాకుండా జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డికి మొదటి




నుండి అత్యంత సన్నిహితునిగా కొనసాగుతూ, కార్పొరేటర్లను సైతం చాకచక్యంగా దగ్గరకు తీసుకోవడంతో గురువారం కథ సుఖాంతం అయింది. దీంతో మొదట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్పొరేటర్లతో సమావేశం అయి జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, మేయర్ అభ్యర్థితోపాటు డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు నాయకులు కార్యకర్తలు భారీగా అక్కడనుండి ర్యాలీగా నగరపాలక సంస్థకు చేరుకున్నారు. భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ లను ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా పరిశీలించి లోపలికి పంపారు. సభా భవనంలో ఏర్పాటుచేసిన ఎన్నికకు కమిషనర్ మనోజ్ రెడ్డి పూర్తిస్థాయిలో ..మిగతా 2పేజీలో

## ప్రజా సమస్యల పరిష్కారమే
# ప్రభుత్వ లక్ష్యం

**ప్రజా దర్బార్‌లో 150కి పైగా అర్జీలు - వెంటనే స్పందన**

**ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి..**

7లో



## వి.కొత్తపల్లి, దుగ్గన్నగారిపల్లిలో వైకాపా సంస్థాగత నిర్మాణ
# కమిటీల ఏర్పాటు

వేముల మేజర్‌న్యూస్ :

6లో



**పట్టణ సుందరీకరణలో భాగంగా పలు సమస్యలపై**

# అధికారులతో సమీక్షా సమావేశం




**బద్వేల్,మేజర్‌న్యూస్ :** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో సుందరీకరణలో భాగంగా పలు సమస్యలపై రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్ అధ్యక్షతన గురువారం కమీషనర్ నరసింహారెడ్డి, గోపవరం తహశీల్దార్ త్రిభువన్ రెడ్డి, ఆర్టీసీ అధికారులతో పాటు తదితర అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమీక్ష సమావేశంలో ఆర్టీసి బస్ స్టాండ్, ఆర్టీసీ షాపింగ్ ..మిగతా 2పేజీలో

**గ్రామ స్థాయి కమిటీలే పార్టీకి పట్టు కొమ్మలు**

# ఎమ్మెల్యే డాక్టర్ సుధా



**అట్లూరు, మేజర్‌న్యూస్:** గురువారం మండలంలోని అట్లూరు గ్రామపంచాయతీలో వైసిపి గ్రామ కమిటీ సభ్యుల నియామక కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా పాల్గొన్నారు పార్టీ అనుబంధ కమిటీలను గ్రామస్థాయి నుంచే బలోపేతం చేయాలనే దృష్టితో పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు రాష్ట్రంలో కమిటీ నిర్మాణ ప్రక్రియను తొలిసారిగా కడప పార్లమెంట్ పరిధిలోని బద్వేలు మిగతా 2పేజీలో

## ప్రగతి నివేదికలు
# సిద్ధం చేయండి..!

**జిల్లా జాయింట్ కలెక్టర్ అధితి సింగ్**



**కడప, మేజర్‌న్యూస్ :** జిల్లాలో అన్ని శాఖలకు సంబంధించి ప్రభుత్వం చేపడుతున్న అన్ని అభివృద్ధి కార్యక్రమాల ప్రగతి నివేదికలను సిద్ధం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అన్ని శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం రాష్ట్ర సచివాలయం నుండి సానుకూల ప్రజా దృక్పథం, ఏజెంట్ స్పేస్ కోసం డాక్యుమెంట్ అప్‌లోడ్, ఎన్టీఆర్ భరోసా, దీపం గ్యాస్, రేషన్ సరఫరా, వరి ధాన్యం కొనుగోలు, ప్రజా రవాణా సేవలు, రిజిస్ట్రేషన్ సర్వీసులు ..మిగతా 2పేజీలో

# శాంతినగర్‌లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మాధవి భూమి పూజ



**కడప రూరల్, మేజర్‌న్యూస్:** గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఎమ్మెల్యేగా స్వర్గీయ డాక్టర్ ఖలీల్ భాషా పేదలకు ఇంటి స్థలాలు కేటాయించి, పిల్లల చదువుకు ప్రాథమిక పాఠశాల నిర్మింప చేయడంతో శాంతినగర్ ఏర్ప డింది. అయితే అప్పటినుండి ఇప్పటివరకు వీధుల్లో సిసి రోడ్లు, డ్రైనేజీ కాలు వలు ఏర్పాటు కాక పోగా నీటికి స్థానిక ప్రజ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడక తప్పులేదు. ఎన్నికల ముందు శాంతినగర్లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన కడప ఎమ్మెల్యే శాంతినగర్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా చూసి ఇంతటి అసౌకర్యాల ఎలా జీవిస్తున్నారని, తాను ఎమ్మెల్యేగా గెలిచి మీ సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అందులో భాగంగా గురువారం రూ,41.30 లక్షల సిసి రోడ్డు నిర్మాణం. స్థానిక ప్రజలు నేటికీ ఇబ్బందులు పడకుండా రూ, 4.2 లక్షలతో బోరుబావి ఏర్పాటు. నివాసాల మధ్య మురుగు తొలగేందుకు రూ, 4 లక్షలతో డ్రైనేజీ కల్వర్టుల నిర్మాణ పనులకు గురువారం ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి నగరాన్ని క్రమంగా అభివృద్ధి పరుస్తున్నామని చెప్పారు. అన్ని ప్రాంతాల్లో మౌ లిక వసతుల కల్పనే తన లక్ష్యమన్నారు. అభివృద్ధి పనులకు పూజలు చేయ డంతో స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

# పోలుగారిపల్లి హరిజనవాడలో డ్రైనేజీ సమస్యపై ప్రజల ఆవేదన



**చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్ :** చింతకొమ్మదిన్నె మండలం పోలుగారిపల్లి హరిజనవాడలో ఇటీవల ప్రారంభించిన డ్రైనేజీ పనులు స్థానికులకు కొత్త ఇబ్బందులను తెచ్చిపెట్టాయి. గ్రామానికి కొత్తగా డ్రైనేజీ కాలువ మంజూరు కాగా, ఆ కాలువ చివర్లో మురుగునీరు ఎక్కడ కలపాలన్న అంశంపై అధికా రులు స్పష్టత ఇవ్వకపోవడంతో ప్రజల్లో ఆందోళన వ్యాపిస్తోంది. డ్రైనేజీ నీటిని హరిజనవాడ వైపు మళ్లించే ప్రయత్నాలు జరుగుతున్నాయన్న సమాచారం గ్రామస్తుల్లో తీవ్ర అసంతృప్తికి దారితీసింది. “మా వూరిలోకి డ్రైనేజీ నీళ్లు తెస్తే మేమెందుకు భరించాలి?” అంటూ వారు ప్రశ్నించారు. ఇప్పటికే వర్షాకాలం లో ఇబ్బందులు తీవ్రంగా ఉంటుండగా, కొత్తగా మురుగునీరు తమ కాలనీలో కి వస్తే పిల్లలు, పెద్దల ఆరోగ్యానికి ప్రమాదం ఏర్పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాక, మండల పరిషత్ పాఠశాల సమీపంలో ఉన్న అవు ట్‌లెట్‌కు మురుగునీరు విడుదల చేయకుండా హరిజనవాడ దిశగా మళ్లించ డంపై కూడా ప్రజలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే వేసిన డ్రైనేజీ కాలువలకు పైకప్పులు వేయకపోవడంతో చిన్నపిల్లలు పడిపోవడం జరి గిన విషయం గుర్తుచేసుకుంటూ, ప్రస్తుతం జరుగుతున్న పనులు మరిన్ని ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అధికారులు తక్షణమే జోక్యం చేసుకుని, మురుగునీరు హరిజనవాడకు కాకుం డా సరైన అవుట్‌లెట్‌కి మళ్లించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాం డ్ చేస్తున్నారు.



# 104 ద్వారా ప్రజలందరికీ మెరుగైన వైద్యం

## – ప్రజల సద్వినియోగం చేసుకోవాలి – ప్రభుత్వ వైద్యాధికారిణి డాక్టర్ షేక్ రోషిణి

**దువ్వూరు, మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందిం చడమే లక్ష్యంగా సంచార చికిత్స కార్యక్రమం ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ప్రభుత్వ ప్రాథమిక వైద్యాధికారిని డాక్టర్ షేక్ రోషిణి పేర్కొన్నారు. దువ్వూరు మండలానికి చెందిన 104 వాహనం ద్వారా మండలంలోని ప్రజలకు మెరుగైన వైద్యం అందుతూ వుండటంతో ప్రజలలో విశేష స్పందన లభిస్తుంది. ముఖ్యంగా మండలంలోని ప్రతి గ్రామంలో రోజుకొక ఊరు చొప్పున వుదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నెలలో మొత్తం 26 రోజులు గ్రామాలకు వెళుతూ సాధారణ రోగాలకు తదితర రోగాలకు అవగాహన కల్పించడమే కాకుండా ఆయా రోగాలకు మెరుగైన మందులను అందిస్తూ, గర్భిణీ స్త్రీలకు ఎత్తు, బరువు కొలత లతో పాటు రక్త శాతాన్ని వివరించి తల్లికి మందులను అందిం చడమే కాక, బిడ్డ ఎదుగు దలకు కావలసిన పౌష్టిక ఆహారం గురించి అవగా హన కల్పిస్తూ, బిడ్డ పుట్టినప్పటి నుంచి ఎటువంటి రోగాలు బిడ్డకు దరిచేరకుండా సరైన సమయంలో బిడ్డకు టీకాలను అందిస్తూ, ప్రభుత్వ ఆస్పత్రుల్లో చేసే సుఖప్రసవం గురించి తెలుపుతూ, ప్రభుత్వం ద్వారాప్రభుత్వ వైద్యశా లల్లో అందిస్తున్నరవాణా సౌకర్యం, అత్యవసర చికిత్స దీర్ఘ కాలిక రోగులకు ప్రభుత్వం ద్వారా ఇచ్చే ఆర్థిక సహాయాన్ని ప్రతి ఒక్కరికీ వివరిస్తూ, ముఖ్యంగా గుండె జబ్బులకు సంబంధించిన వారికి 104 వాహనంలో ఈసీజీ కొన్ని రకాల మందులు అందిస్తున్నాం అని అన్నారు. ముఖ్యంగా గురువారం మండలంలోని చిన్నసింగనపల్లె గ్రామములో 104 వాహనం ద్వారా ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు.



కార్యక్రమంలో భాగంగా డాక్టర్ షేక్ రోషిణి గ్రామాని కి విచ్చేసి ఫ్యామిలీ కాన్సెప్ట్ విధానాన్ని పరిశీలిస్తూ ఈ ఫ్యామిలీ కాన్సెప్ట్ విధానం ద్వారా దాదాపు 14 రకాల పరీక్షలు 65 రకాల మం దులను అందించడం జరుగుతుందని ప్రభుత్వం అందించే అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు తెలిపారు. ఎన్ సిడి 4.ఓలో క్యాన్సర్ వ్యాధి గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పిహెచ్‌ఎన్ శాంతకుమారి,సిహెచ్ ఓ చొక్కం హరిచందన, ఏఎన్ చంద్రకళ,104 డీఈవో రామచంద్రారెడ్డి, ఆశాకార్యకర్తలు గ్రామస్తులు గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

# మానవ హక్కుల పరిరక్షణకు నిరంతర కృషి

## హెచ్‌ఆర్పీసిఐ జిల్లా వర్కింగ్ ఛైర్మెన్ చెన్నయ్య



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** మానవ హక్కుల పరిరక్షణే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తు న్నామని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కడప జిల్లా వర్కింగ్ కమిటీ చైర్మన్ మంచాల చెన్నయ్య అన్నారు. నగరంలోని హెచ్.ఆర్.పి.సి.ఐ కార్యాల యంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మా ట్లాడుతూ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నేషనల్ ఛైర్మెన్ తాళ్ళూరి ప్రసన్న కుమార్ ఆదేశాల మేరకు మానవ హక్కుల కోసం పోరాడుతున్నామ న్నారు. ఎక్కడైనా మానవ హక్కులకు భంగం వాటిల్లితే తమ సంస్థను సంప్రదిం చాలని సూచించారు. భారత రాజ్యాంగం ప్రతి ఒక్క వ్యక్తికి కొన్ని హక్కులను కల్పించిందన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో ప్రతి ఒక్క మనిషికి హక్కులను ప్రత్యేకంగా పొందుపరిచారని చెప్పారు. ఆ హక్కులకు ఇబ్బంది కలి గినా. భంగం వాటిల్లినా అలాంటి వారు చట్టపరంగా కూడా ముందుకు వెళ్లి న్యాయం పొందవచ్చన్నారు. అంతే కాకుండా తమ సంఘం ఆధ్వర్యంలో పలు సామాజిక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తూ సమాజ అభివృద్ధికి పాటుపడుతు న్నామని తెలిపారు. అలాగే మానవ హక్కులపై పాఠశాలలు, కళాశాలల్లో, గ్రా మీణ, పట్టణ ప్రాంతాలలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపా రు.ఎవరైనా తన సెల్ నెంబర్ 9502662764 కు ఫోన్ చేస్తే వారి వద్దకు వచ్చి వారి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. సంబంధిత అధి కారులు,ప్రజా ప్రతినిధుల దృష్టికి ప్రజల సమస్యలు తెలియజేసి వాటిని పరిష్క రించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన వివరించారు.

# నేడు మండల సర్వసభ్య సమావేశం

## మండల అభివృద్ధి అధికారి సుబ్బారెడ్డి



**దువ్వూరు, మేజర్‌న్యూస్:** నేడు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ నేడు శుక్రవారం స్థానిక మండల ప్రజా పరిషత్ సభా భవనం నందు మండల సాధారణ సర్వసభ్య సమావేశం మండల ప్రజా పరిషత్ అధ్యక్షుల అధ్యక్షతన నేడు ఉదయం 11:00కు నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి సుబ్బారెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి జడ్పిటిసి, ఎంపీటీసీలు, సర్పంచులు, మండలంలోని సంబంధిత అధికారులు తప్పకుండా హాజరు కావాలని తెలియజేశారు. అలాగే మండలంలోని అన్ని శాఖల అధికారులు సంబంధిత శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికల పూర్తి సమాచారంతో సమావేశానికి కచ్చితంగా హాజరుకావాలని తెలిపారు.

# ఎగువ రామాపురం గ్రామ పంచాయతీ కేంద్రంలోనే పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలి

## వైఎస్ ఆర్సీపి ఐటీవింగ్ ప్రెసిడెంట్ బాసిరెడ్డి మధుసూదన్ రెడ్డి



**కలసపాడు మేజర్‌న్యూస్:** కలసపాడు మండలంలోని,ఎగువ రామాపురం ఎస్సీ కాల నీ పోలింగ్ కేంద్రం ఎగువ రామపురం లోనే ఉంచాలని వైఎస్‌ఆర్సీపి ఐటీ వింగ్ ప్రెసి డెంట్ బాసిరెడ్డి మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎగువ రామాపురం గ్రామ పంచాయతీలో నుండి రెడ్డిపల్లి గ్రామాన్ని విడ దీసి ప్రత్యేక పంచాయతీ చేయాలంటే చేసు కోండి కానీ రామాపురం పరిధిలోని గ్రామ పంచాయతీ పరిధిని, తక్కువ చేయటం సమంజసం కాదని, ఎగువ రామా పురం గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రజలు రైతులు ఓటర్లను ఇతర గ్రామా లలో కలిపేందుకు పంచాయతి పేరు మార్చటానికి సిద్ధపడి ముందుకు సాగా లని అనుకుంటే ఎలాగైనా అడ్డుకుంటామని రామాపురం మాకు మా సొంత ఊరు అయిన ఎగువ రామాపురంలో అన్ని వసతులు ఉన్నాయని స్కూల్, హాస్పిటల్, సచివాలయం, ఉపాధి హామీ కార్యాలయం మరియు మంచి ఆహ్లాదకరం అయిన జీవనం ఉన్నాయి ఇవన్నీ పొగట్టు కొని 3 కిలోమీటర్లు వెళ్లి మేము ఓటు వేయ లేము దయచేసి రామాపురం ఎస్సీ కాలనీ ఇప్పుడు చేస్తున్న రెడ్డిపల్లి గంగాయిపల్లిలో కలపవద్దని కోరుకుంటున్నాము. అలా జరిగితే మేమందరం కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతా మని ప్రభుత్వానికి, తెలియజేస్తున్నామని వారు తెలిపారు.

# ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కలసపాడు యస్.ఐ. సుభాన్‌కు ఘన సన్మానం



**కలసపాడు: మేజర్‌న్యూస్:** కలసపాడు మండలంలోని ఆటో డ్రైవర్ల యూనియన్ ఆధ్వర్యంలో కలసపాడు సబ్ ఇన్స్పెక్టర్ శుభాన్ కలసపాడు యస్.ఐ.గా భాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఆటో డ్రైవర్స్ యూనియన్ ప్రతినిధులు శాలువా పూల మాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు ప్రజలకు అందుబాటులో ఉండి,ప్రయాణికులకు భద్రత కల్పించే భాద్యతలు ఆటో డ్రైవర్స్, యూనియన్ ప్రతి నిధులు తీసుకోవాల్సిన బాధ్యత మీ అందరిపై ఉం దని యస్.ఐ.సుభాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్స్ యూని యన్ ప్రతినిధులు యంబడి శింగరయ్య(చంటి), దిలీప్, పీరయ్య, రఫీ,ఖాదర్ భాష,శేఖర్, నజీర్,ఖాదర్ భాష,గుడిమె జయరావు, సంటేయ్య, ఖాసిం, షరీఫ్,తదితరులు, పాల్గొన్నారు.

## నేడు టిడిపి కార్యాలయంలో ప్రజా దర్బార్..!



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ రితేష్ రెడ్డి నేడు ఉదయం 9:30 బద్వేల్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు టిడిపి పార్టీ కార్యాలయం సమాచారం అందజేశారు. ఈ కార్యక్రమంలో రితేష్ రెడ్డి గారు ప్రజల సమస్యలను, వినతులను ఓపికతో విని, తక్షణమే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటారు అని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ సమస్యలను తెలియజేసి పరిష్కరించుకోవలసిందిగా బద్వేల్ టిడిపి కార్యాలయం సిబ్బంది తెలిపారు.

## అమగంపల్లి పంచాయతీలో విలీనం చేయొద్దు



**కాశినాయన మేజర్‌న్యూస్ :** శ్రీఅవధూతకాశినాయనమండలంఅమగంపల్లి గ్రామ పంచా యతిలోఇటుగుల్లపాడుగ్రామపంచా యతీలోని అక్కంపేట, కొట్టాలపల్లి గ్రామాలు విలీనంచేయొద్దని అమగంపల్లి గ్రామపంచాయతీ ప్రజలందరు ముక్తకంఠంతో చేతులు జోడించి నమస్కరించి జిల్లా కలెక్టర్ కు విన్నవిస్తున్నారు. అమగంపల్లి కేంద్రం గా అమగంపల్లి, అంబవరం, జ్యాన్నేసుపేట,రామచంద్రాపురం గ్రామాలతో 2000 సంవత్సరం లో గ్రామ పంచాయతిగా ఏర్పడింది. అప్పటి నుండి నేటివరకు అమగం పల్లి గ్రామ పంచాయితీ లో గుడిమె చిన్నమ్మ(ఎస్సి),గుండ్లకుంటశ్రీరాములు (బిసి), షేక్ మున్ని (ఓసి), ప్రస్తుతం అయ్యపు సౌమ్య దీప్తి (ఓసి) లు సర్పంచులుగా ఎలాంటి మచ్చ లేకుండా ఒత్తిడిలు గానీ,గలా టలు, కక్ష్యలు గాని, కార్పణ్యాలు, పోలింగ్ బూతుల్లో అలజడి గాని లేకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగి ప్రజలకు ఎలాంటి సమస్య లు, లేకుండా సౌకర్యవంతమైన పాలనా అందిస్తున్నారు. అయితే .ప్రతి ఎన్నికల్లో అక్కంపేట, కొట్టాల పల్లి గ్రామాలకు చెందిన నాయకు లు, ప్రజలు ప్రతి చిన్న దానికీఘర్షణ లుపెట్టుకొని,అశాంతికలిగిస్తూశాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తుండ టంతో పాటు ఎన్నికల భూతులో ఘర్షణలు పడుతూ ప్రజలను ఓట్లు వేయనీయకుండ భయాందోళనలు కలిగిస్తున్నారన్నారు. ఇది గమనించి న ప్రభుత్వం అమగంపల్లి నుపంచా యతీ గాచేశారు. అక్కంపేట,కొట్టాల పల్లి గ్రామాలకు చెందిన కొందరు రాజకీయ స్వార్థనాయకులుఇటుగు ళ్లపాడు గ్రామ పంచాయతీ నుండి అమగంపల్లి పంచాయతీ లో చేర్చా లని రాజకీయ పావులు కదుపుతు న్నారని,వాటిని పరిగణనలోకి తీసు కోకుండాఅమగంపల్లిలోవేటినికలప కుండాయధావిధిగాఉంచి,ప్రశాంతంగాప్రజలుఉండేలాచూడాలనికోరారు. రాజకీ య పంథా తో విలీన దిశ గా అడుగులు వేస్తే న్యాయస్థానం ఆశ్రయిస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ పంచాయతీ కార్యదర్శి కి ఇప్పటికే విలీన రిజల్వేషన్లు పంపా లని లేఖలు పంపారన్నారు. వాటిని విరమించుకోవాలని కోరారు.

## ప్రారంభమైన గురుపూజోత్సవాలు



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** బ్రహ్మంగారి మనవరాలు గురు పూజ ఆరాధన ఉత్సవాలు గురువారం సుప్రభాత సేవతో ప్రారంభమయ్యాయి భక్తుల కోసం ఆలయాన్ని అలంకరించారు భక్తులకు ఎండా చలి నుంచి రక్షణ కోసం చదువు పందిళ్లు ఏర్పాటు చేశారు. రాత్రికి గ్రామోత్సవం సాంస్కృతి కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ కార్యక్రమాలను ఈవో జగన్మోహన్ రెడ్డి పర్యవేక్షించనున్నారు.

## సిఐటియును ఆదరించండి.. కార్మిక వర్గ పోరాటాలను బలపరచండి..!

### సిఐటియు మాజీ జిల్లా కార్యదర్శి జి. శివకుమార్

**గోపవరం మేజర్‌న్యూస్ :** సిఐటియును ఆదరించండి కార్మిక వర్గ పోరాటాలను బలపరచాలంటూసిఐటియు మాజీ జిల్లా కార్యదర్శి జి. శివకుమార్ కోరారు. గురువారం నాడు సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్(సిఐటియు) బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 31 నుండి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరగనున్న సిఐటియు అఖిలభారత 18వ మహాసభల జయప్రదానికై విరాళాల సేకరణ కార్యక్రమాన్ని సిఐటియు మాజీ జిల్లా కార్యదర్శి జి శివకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ సర్కార్ కార్మిక హక్కులను కాలరాసే విధంగా 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా మార్చుతున్నదని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తున్నదని, రాష్ట్రంలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల తో సహా ఉద్యోగులు ఉపాధ్యాయులు ఎదురుచూస్తున్న 12వ పి.ఆర్.సిని తెలుగుదేశం కూటమి ప్రభుత్వం వెంటనే ప్రకటించి జీతాలు పెంచాలని, డిఏ, సరెండర్ లీవ్ బకాయిలు చెల్లించాలని, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు చేయాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన 13 గంటల పని దినాన్ని రద్దు చేయాలని, మహిళ కార్మికులతో రాత్రిపూట షిఫ్ట్ లలో పని చేయించే విధానాన్ని స్వస్తి పలకాలని, రిటైర్మెంట్, అనారోగ్యం, చనిపోయిన వారి స్థానాలలో వారి పిల్లలకు ఉద్యోగ అవకాశం కల్పించాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, సమాన పనికి- సమాన వేతనం అమలు చేయాలని,



అసంఘటితరంగా కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ విధానాలను ఉపసంహరించుకోవాలని నిరంతరం పాలక ప్రభుత్వాలపై ఆందోళన పోరాటాలు నిర్వహిస్తున్న సిఐటియు అఖిలభారత 18వ మహాసభలు విజయవంతం పట్టణంలోని వ్యాపారులు,ఉద్యోగులు, మేధావులు, అన్ని వర్గాల ప్రజలు విరివిగా విరాళాలు అందించి కార్మిక వర్గ పోరాటాలను బలపరచవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసులు, సిఐటియు పట్టణ కన్వీనర్ కె.నాగేంద్రబాబు, పట్టణ కమిటీ సభ్యులు పఠాన్ చాంద్ బాషా, కాలువ శివకుమార్, పట్టణ నాయకులు గంప అనంతమ్మ, షేక్ ఖైరూన్ బీ, మురా ప్రసాద్, కార్యకర్తలు సుధాకర్, బాలస్వామి, బాలమ్మ, రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ వెంకటరావుకు ఇంటర్నేషనల్ రీసెర్చ్ ఎక్సలెన్స్ అవార్డు - 2025

### కళాశాల ప్రతిష్టను పెంచిన డా. వెంకటరావు

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్లలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో భౌతిక శాస్త్రంలో అసోసియేట్ ప్రొఫెసరైన డాక్టర్ కె. వెంకట రావు ఇంటర్నేషనల్ రీసెర్చ్ ఎక్సలెన్స్ అవార్డు - 2025 అందుకున్న సందర్భంగా కాలేజీ లో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. శామ్యూల్ డేవిడ్ రాజ్ మాట్లాడుతూ డా. వెంకట రావు పరిశోధనా రంగంలో సాధించిన ఈ అంతర్జాతీయ గౌరవం కాలేజీ ప్రతిష్టను మరింత ఎత్తుకు చేర్చిందని పేర్కొన్నారు. విద్యార్థులకు పరిశోధనా స్ఫూర్తి నింపడంలో ఆయన చేస్తున్న సేవలు అభినందనీయమని తెలిపారు. అలాగే అలాగే కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్ రావు మరియు అధ్యాపకులు మాట్లాడుతూ డా. వెంకట రావు చేసిన నిరంతర పరిశోధన, పబ్లికేషన్లు, అంతర్జాతీయ సెమినార్లలో ప్రదర్శించిన పేపర్లు ఈ పురస్కారాన్ని అందుకోవడానికి ప్రధాన కారణమన్నారు. విద్యార్థులు తమ ఇష్టాధ్యాపకుడికి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ ఆయన నుండి పరిశోధనా రంగంలో ఉన్నతమైన మార్గదర్శకత్వం పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సులోచన ఇతర బోధనా మరియు బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. డా. వెంకట రావును అందరూ పుష్పగుచ్ఛాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



## మహిళల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

### ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్..

**వై వి యు, పెండ్లిమర్రి ,మేజర్‌న్యూస్ :** మహిళల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకోవాలని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ అన్నారు. లైంగిక వేధింపుల నిరోధక అంతర్గత ఫిర్యాదుల కమిటీ డైరెక్టర్ ఆర్థిక శాస్త్రంలో ప్రొఫెసర్ డాక్టర్ ఎం. అనిత అధ్యక్షతన "డిజిటల్ హింసపై సంభాషణ తో 16 రోజుల క్రియాశీలత"లో భాగంగా "ప్రతి మహిళ బాలికపై డిజిటల్ హింసను నిర్మూలించేందుకు ఐక్యం అవుదాం అనే అంశంపై వెబినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ మహిళలు ధైర్యంగా ఉండాలన్నారు రిసోర్స్ పర్సన్స్ గా హాజరైన ఆంధ్రప్రదేశ్ మహిళా భద్రతా సెల్ సిఐడి 2 విభాగ పోలీసు సూపరింటెండెంట్ ఐపీఎస్ అధికారి రత్న వెలిసెల " మహిళలు,బాలికలపై డిజిటల్ హింస" అనే అంశంపై అవగాహన కల్పించారు. డిజిటల్ హింస ప్రాయోగిక కోణాన్ని వివరిస్తూ, వివిధ రకాల ఆన్‌లైన్ వేధింపులపై చర్చించారు. ఈ సందర్భంలో సంబంధిత సమాచార సాంకేతిక చట్టాల (ఐటీ యాక్ట్) నిబంధనలు, శిక్షా విధానాలను వివరించారు. ప్రస్తుతం ఈ చట్టాలు కఠినంగా అమలులో ఉన్నాయని, నేరం తీవ్రతను బట్టి గరిష్టంగా ఏడు సంవత్సరాల వరకు జైలు శిక్షతో పాటు 2లక్షల వరకు జరిమానా విధించే అవకాశమున్నదని ఆమె తెలిపారు. అంతేకాకుండా, నేషనల్ సైబర్ క్రైమ్ పోర్టల్, శక్తి వారియర్, ఈగిల్, సిఐడి సైబర్ సెల్స్ వంటి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల వేదికలను, అలాగే వివిధ హెల్ప్‌లైన్‌లను బాధితులు ఉపయోగించుకోవచ్చని హితవు పలికారు. మహిళలు తమ వ్యక్తిగత వివరాలు, ఫోన్ నంబర్, లోకేషన్ సమాచారం లేదా ఇతర సున్నితమైన డేటాను తెలియని లేదా పూర్తిగా విశ్వసించ లేని వ్యక్తులతో పంచు కోవద్దని ఆమె సూచించారు. మరో రిసోర్స్ పర్సన్ ఢిల్లీ అంబేద్కర్ విశ్వవిద్యాలయం జెండర్ స్టడీస్ ప్రోగ్రామ్ డాక్టర్ బిందు కెసి మాట్లాడుతూ " విశ్వవిద్యాలయ స్థలాలలో లైంగిక వేధింపుల నివారణ (పోక్సో) బియాండ్ కంప్లైన్స్ : ప్రివెన్షన్ ఆఫ్ సెక్సువల్ అరస్మెంట్ ఇన్ యూనివర్సిటీ స్పేసెస్ ) పై అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్యం అనేది కేవలం ఓటు వేసి ప్రతినిధులను ఎన్నుకోవడమే కాకుండా, మహిళలకు సమానత్వం, మాట్లాడే స్వేచ్ఛ, గౌరవంతో జీవించే హక్కు లాంటి విలువలను కూడా నిజంగా అమలు చేయించుకోవడం ద్వారా మాత్రమే



సాధ్యమవుతుందన్నారు. మహిళలు అవమానానికి, వేధింపులకు గురయ్యే సమయంలో సమాజం నిశ్శబ్దంగా ఉండకూడదని ఆమె హెచ్చరించారు. ఆమె కుటుంబాల పాత్రను ప్రస్తావిస్తూ, పిల్లలు పాఠశాలల లో లేదా పరిసరాల్లో ఎదుర్కొనే వేధింపుల గురించి నిర్భయంగా చెప్పుకునేందుకు ఇళ్లలో సురక్షిత వాతావరణం కల్పించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఇలా చేయడం ద్వారా అనైతిక, అసాంఘిక చర్యలను ముందుగానే నివారించడం సాధ్యమవుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. పద్మ మహిళా సాధికారత ప్రస్తుత సమాజంలో అత్యంత కీలకమైన అంశమని, మహిళలు తమ హక్కులను తెలుసుకుని వాటిని వినియోగించుకోవడం అవసరమని పేర్కొన్నారు. ప్రిన్సిపల్ టి. శ్రీనివాస్ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు డా. బి. రమేష్,ఎంబిఏ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పి.వి.వరప్రభాకర్,గ్రామీణ వ్యవసాయ అభివృద్ధి సంఘం ఎన్జీవో బి. మదన్ మోహన్ రెడ్డి ,న్యాయవాది ఆర్ విజయ భారతి ,ఎం. సరళ. ఎన్. సుమలత, తేజావత్ జగదీష్, ఓ. సుష్మ, ఎస్. రుక్సానా, విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

# బివిఆర్ అగ్రికల్చర్ కాలేజీలోని స్నో వైట్ మష్రూమ్ యూనిట్ సందర్శన..!




**బి కోడూర్ మేజర్‌న్యూస్ :** బివిఆర్ అగ్రికల్చర్ కాలేజీలోని స్నో వైట్ మష్రూమ్ యూనిట్ ను గురువారం సందర్శించినమున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవ్యవసాయ రంగంలో జరుగుతున్న నూతన ఆవిష్కరణలు, న్యాచురల్ ఫార్మింగ్ ద్వారా పండించే ఆకు కూరల సాగులో వినియోగించే ఆధునిక పద్ధతులు, విద్యార్థుల అడిగి ప్రాక్టికల్ శిక్షణ కార్యక్రమాన్నిపరిశీలించారు. అధ్యాపకులు చేస్తున్న కృషిని కమీషనర్ అబినందించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ నరసింహా, పారిశ్రామిక వేత్త సురేష్ ,అగ్రికల్చర్ కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు .

# పోరుమామిళ్ల పట్టణంలో దొంగలు హల్చల్

## భయాందోళనలో షాపు యజమానులు



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణంలో దొంగలు మరియు దొంగతనాలు ఎక్కువ అయ్యాయని, ఇంటి మరియు షాపు యజమానులు జాగ్రత్తగా ఉండాలని సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ మండల కార్యదర్శి రవికుమార్ లు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.పట్టణంలో ప్రధాన రహదారి పై ఉన్న షాపులలో దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయి అని పోలీసు అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు తెలిపారు. అనంతరం సిపిఐ నాయకులు మాట్లాడుతూ పట్టణంలో గత 30 రోజుల నుండి దొంగలు హెూటళ్లల్లో, ఇళ్లలో, ఎలక్ట్రికల్ రివైండింగ్ తదితర షాపుల్లో అలాగే బుధవారం రాత్రి సాయిబాబా గుడి సందులో వంకదారి జయరాములు షాపులో సామాన్లు, మెయిన్ రోడ్డు గాజుల్లా టి అంగడి మరియు ప్రక్కన నాలుగు షాపుల్లో బీగాలు పగలగొట్టి డబ్బులను దొంగలించారనీ మరియు నర్సింగ్ పల్లె ప్రాంతంలో రెండు ట్రాన్స్ఫార్మర్లు దొంగలించి అందులోని రాగి నీ తీసుకెళ్లారని తెలిపారు. ఒక షాపులో దొంగతనం జరిగినప్పుడు పోలీస్ అధికారులు చర్యలు తీసుకుంటే ఇంకో షాపు యజమాని బలైపోయేవాడు కాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలో రోడ్డు విస్తరణ పనులు జరుగుతుండడం వలన సీసీ కెమెరాలు మొత్తం తొలగించడం వలన ఈ సమస్యలు తలెత్తుతున్నాయని వారు తెలిపారు. మెయిన్ రోడ్డులోని హెూటల్ ఆంజనేయులు షాపులో 30 వేలు దొంగలు తీసుకెళ్లారని యజమాని తెలిపారు. ఇప్పటికైనా ప్రజలు అప్రమత్తంగా ఉండి ఏదైనా సమస్య లేదా అనుమానం వచ్చినట్లయితే పోలీసు వారికి తెలపాలని వారు విన్నవించారు.ఈ కార్యక్రమంలో బాధితులు చెన్నారెడ్డి, విష్ణు, రమణయ్య, సఫా, అబ్దుల్ బాషా, సురేష్, శ్రీను,ఖదీర్, తదితరులు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శిగా-చంద్రగిరి లీలా కృష్ణ



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** అఖిల భారత విద్యా సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) జిల్లా సహాయ కార్యదర్శిగా స్థానిక పట్టణానికి చెందిన చంద్రగిరి లీలా కృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం కడప లో ముగిసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా లీలా కృష్ణ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకముతో జిల్లా సహాయ కార్యదర్శిగా పదవి ఇచ్చిన పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా స్థాయిలో విద్యార్థుల హక్కుల కోసం పోరాడేందుకు, విద్యారంగ సమస్యలను పరిష్కరించేందుకు, సంఘాన్ని బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటాలకు సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు.

# క్విజ్ పోటీలో విద్యార్థుల ప్రతిభ

**వై. వి. యు... పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం 'తెలుగు సూర్యుడు' సి.పి.బ్రౌన్ 142వ వర్ధంతిని (డిసెంబర్ 12) పురస్కరించుకొని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజ శేఖర్, బాధ్య కుల సచివులు ఆచార్య పి.పద్మ, సంచాలకులు ఆచార్య జి.పార్వతి ఆధ్వర్యంలో ఈనెల 6 నుండి 12.వ తేదీ వరకు బ్రౌన్ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నది. అందులో భాగంగా ఆరవరోజు ఆదివారం ఉదయం 8,9,10 తరగతుల విద్యార్థులకు 'కడప జిల్లా చరిత్ర, సంస్కృతి, సామాజిక అంశాలు' పై 'క్విజ్' పోటీని నిర్వహించింది. క్విజ్ మాస్టర్ గా డాక్టర్ చింతకుంట శివారెడ్డి, న్యాయ నిర్ణేతలుగా కందిమళ్ల రాజారెడ్డి, ఎస్.సుబ్బరాయుడు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో బాల వికాస్, కెఎస్ఆర్, స్ప్రౌట్‌వాలీ, శ్రీ మారుతి సి.జి..ఆర్. పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు 90 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బ్రౌన్ గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**నేడు సి.పి.బ్రౌన్ 142వ వర్ధంతి ముగింపు సభ**

నేడు సి.పి.బ్రౌన్ 142వ వర్ధంతి ముగింపు సభ శుక్రవారం సాయంత్రం 5-00 గంటలకు ముగింపు సమావేశం నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్ ఆచార్య పార్వతి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యోగి వేమన విశ్వవిద్యాలయం



ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్, విశిష్ట అతిథులుగా బాధ్య కులసచివులు ఆచార్య జి.పార్వతి, విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి.శ్రీనివాస్, సభాధ్యక్షులుగా సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి.పార్వతి, గౌరవ అతిథిగా తానా పూర్వ అధ్యక్షులు డా.తోటకూర ప్రసాద్, ప్రధాన వక్తగా అనంతపురం ఆకాశవాణి సీనియర్ వ్యాఖ్యాత డా.జగర్లపూడి శ్యామ సుందర శాస్త్రి హాజరవుతున్నారని తెలిపారు. 'రామరాజభూషణుని కవితామాధుర్యం' అంశంపై .జగర్లపూడి శ్యామసుందర శాస్త్రి ప్రసంగిస్తారని వివరించారు. విజేతలకు బహుమతుల ప్రదానం ఉంటుందన్నారు.

# రంగనాథ శ్రీ రంగనాథ : 12 గంటలవుతున్న తెరవని ఆలయ తలుపులు

**పులివెందుల మేజర్‌న్యూస్ :** దేశంలోని ప్రసిద్ధిగాంచిన ఆలయాల్లో శ్రీ రంగనాథ స్వామి ఆలయం ఒకటి. శ్రీ రంగనాథుని ఆలయం పులివెందులలో ఉండడంతో దేశంలోనే మూడవ స్థానంలో పులివెందుల ఉండడంతో మధ్యరంగమని ఎంతో ప్రసిద్ధిగాంచింది. కర్ణాటక తమిళనాడులో దేవాలయాలు ఉన్నప్పటికీ ఆంధ్రప్రదేశ్ కర్ణాటక బార్డర్లో ఉన్న భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ఉంటారు. కానీ గురువారం పులివెందుల పట్టణంలోని రంగనాథ స్వామి ఆలయం 12 గంటల అవుతున్న తలుపులు తెరిచే వారే లేరు. స్వామిని దర్శించుకోవడానికి కర్ణాటక రాష్ట్రం బాగేపల్లి గ్రామానికి చెందిన రాజగోపాల్ అనే భక్తుడు ఉదయం 6 గంటల నుంచి ఆలయం తలుపులు , తెరుస్తారని 12 గంటల వరకు వేచి ఉన్నారు. కానీ ఆలయ తలుపులు తెరవలేదు దీంతో ఆలయ పరిసర ప్రాంతాల్లో కొంతమందిని అడగగా ఆలయ అర్చకులు ఫోన్ నెంబర్ ఇవ్వడం జరిగింది దీంతో ఆయన ఆలయ అర్చకునికి ఫోన్ చేస్తే మీరు వచ్చేముందు నాకు ఫోన్ ద్వారా సమాచారం అందించి ఉంటే నేను ఆలయం తలుపులు తెరిచే వాడినని సమాధానం ఇవ్వడం జరిగింది. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు... ఎంతో ప్రసిద్ధిగాంచిన రంగనాథ స్వామి ఆలయం తలుపులు తెరవకపోవడం చాలా బాధాకరం సంబంధిత అధికారులు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతోనే ఆల తలుపులు తెరవడంలేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత దేవాదాయ శాఖ అధికారులు స్పందించి 24 గంటలు ఆలయం తలుపులు తెరిచి భక్తులకు స్వామివారి దర్శన భాగ్యాలు కలిగించాలని భక్తులు ప్రజలు కోరుతున్నారు



# అట్టహాసంగా ప్రారంభమైన కడప డివిజన్ లీప్ టీచర్స్ క్రికెట్, త్రోబాల్ టోర్నమెంట్

చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ : కడప డివిజన్ పరిధిలో లీప్ టీచర్స్ క్రికెట్ మరియు త్రోబాల్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. డిసెంబర్ 11 నుండి 13, 2025 వరకు కే.యస్.ఆర్.యం ఇంజనీరింగ్ కాలేజీ మైదానంలో ఈ క్రీడా పోటీలు నిర్వహించబడుతున్నాయి. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా కమలాపురం శాసనసభ్యులు కృష్ణ చైతన్య రెడ్డి హాజరై ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ "రోజంతా పిల్లలకు పాఠాలు చెప్పుతూ ఒత్తిడిలో ఉంలటున్న మీకు మైండ్ రిలీఫ్ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ టోర్నమెంట్లు నిర్వహిస్తోంది. మీ ఉత్సాహం చూస్తుంటే చాలా సంతోషంగా ఉంది. 60 ఏళు పైబడిన టీచర్లు కూడా ఇలాంటి క్రీడల్లో పాల్గొనడం చాలా అభినందనీయం. ఈ మూడు రోజులు ఎలాంటి ఒత్తిడి లేకుండా ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆనందంగా గడపండి" అని అన్నారు. అలాగే వచ్చే ఏడాది నుండి ఈ టోర్నమెంట్‌లో మరిన్ని క్రీడలను జోడించి, నవంబర్ నెలలో నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఉపాధ్యాయుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అని మరోసారి స్పష్టం చేశారు.మ్యాచ్ నిర్వహణ బాధ్యతలను వ్యాయామ ఉపాధ్యాయులు శివశంకర్ రెడ్డి, జిలాని భాష, రామచంద్ర, రమణమ్మ, సంతోషి, నరేంద్ర తదితరులు నిర్వహించారు. క్రీడాస్ఫూర్తితో ప్రారంభమైన ఈ మూడు రోజుల టోర్నమెంట్ ఉపాధ్యాయులలో విశేష ఉత్సాహాన్ని రేకెత్తించింది. కార్యక్రమంలో ఏటూరు రామచంద్ర రెడ్డి, నాగిరెడ్డి పల్లె సొసైటీ బ్యాంక్ చైర్మన్ గంధం మోహన్ బాబు, కడప డివిజన్ కోఆర్డినేటర్ యం ఈ ఓ గంగాధర్ నాయక్, రిటైర్డ్ డిప్యూటీ ఈ ఓ నాగమణి రెడ్డి, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ చక్రపాణి రెడ్డి, తొమ్మిది మండలాల విద్యాశాఖ అధికారులు, క్రికెట్ మరియు త్రోబాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.




# అచ్చమ్మ మరణం బాధాకరం: బసిరెడ్డి.రవీంద్రారెడ్డి

**కాశినాయన మేజర్‌న్యూస్ :** కాసినాయన మండలం గంగనపల్లె గ్రామానికి చెందిన, గోడి రమణారెడ్డి తల్లి అచ్చమ్మ ,అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి వారి స్వగృహానికి వెళ్లి ఆమె పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రాగడ సానుభూతి వ్యక్తపరిచారు. అధైర్య పడవద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఆయనతోపాటు టీడీపీ నాయకులు కొండ



నరసింహ రెడ్డి,నర్సిరెడ్డి,శంకర్ రెడ్డి,పీరావాలి సుబ్బయ్య,వెంకట రమణ తదితరులు హాజరయ్యారు.

## వైసీపీ మండల ఉపాధ్యక్షుడిగా శివారెడ్డి

**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** బ్రహ్మంగారి మఠం మండలం వైసిపి మండల ఉపాధ్యక్షులు గా వెల్లటూరు శివారెడ్డి ఎత్తక సుబ్బారెడ్డిలు ఎన్నుకున్నారు. సోమిరెడ్డి పల్లె గ్రామపంచాయతీ కమిటీ అధ్యక్షులుగా వెల్లటూరు శివారెడ్డి సోమిరెడ్డిపల్లి పంచాయతీ వైసీపీ జనరల్ సెక్రటరీగా సోమిరెడ్డి పల్లె గురుమూర్తి పార్టీ వర్గాలు తెలిపాయి.

## కమిటీలతోనే పార్టీ బలోపేతం

### గ్రామ కమిటీల రాష్ట్ర కోఆర్డినేటర్ వజ్ర భాస్కర్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** గ్రామ కమిటీలతోనే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందని జరగబోయే ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుల పనిచేసి పార్టీని అధికారంలోకి తెచ్చుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని గ్రామ కమిటీల రాష్ట్ర కోఆర్డినేటర్ వజ్రా భాస్కర్ రెడ్డి అన్నారు. పులివెందుల మండల పరిధిలోని తుమ్మలపల్లె గ్రామంలో గురువారం గ్రామ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత గాలికి వదిలేసిందన్నారు ప్రస్తుతం రైతులు రాష్ట్ర వ్యాప్తంగా పండ్ల తోటలకు గిట్టుబాటు ధర కూడా కల్పించలేదని ఓటమి ప్రభుత్వం చెప్పేవన్నీ అబద్ధాలని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి ప్రజలే గట్టి బు ద్ధి చెబుతారన్నారు కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు బలరాంరెడ్డి అజ్జు గుట్ట భాస్కర్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి హేమంత్ రెడ్డి సుబ్బారెడ్డి బాబురెడ్డి ప్రతాప్ రెడ్డి డి బాబు వెంకట్రామిరెడ్డి రామ మల్లేశ్వర్ రెడ్డి భాస్కర్ రెడ్డి మోహన్ రెడ్డి హరికృష్ణ రెడ్డి సర్పంచ్ అనూష ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు

## ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న రవీంద్రారెడ్డి



**కాశీనాయన మేజర్‌న్యూస్ :** కాశినాయన మండలం ఉప్పులూరు లో పోలీరెడ్డి, బాలయపల్లె లో క్రిష్ణారెడ్డి, బృందం అయ్యప్పలు ఇరుముడి ధరించి శబరిమలకు వెళ్తున్న సందర్భంగా బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి, రవీంద్రారెడ్డి ఇరుముడి కార్యక్రమంలో పాల్గొని అయ్యప్ప స్వాముల ఆశీర్వాదం తీసుకున్నారు. క్షేమంగా వెళ్లి స్వామివారిని దర్శించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఆయనతోపాటు సొసైటీ బ్యాంకు డైరెక్టర్ కృష్ణయ్య,కొండ నరసింహారెడ్డి,నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలన యాత్రను విజయవంతం చేయాలి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** అటల్-మోదీ సుపరిపాలన యాత్రను విజయవంతం చేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి ప్రదీప్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ భారత రత్న, మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్ పేయి శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఈ నెల 11 నుంచి 25 వ తేదీవరకు ఆయన స్ఫూర్తిని యువత లో నింపేందుకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ బస్సు యాత్ర నిర్వహిస్తున్నారని వివరించారు. 18 ఏళ్ళ వయసులో అటల్ జీ క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న స్వాతంత్ర్య ఉద్యమకారుడు వాజ్పేయ్ అన్నారు. అయన తెచ్చిన పాలసీలు దేశాభివృద్ధికి పునాదులని, పోక్రాన్ అణుపరీక్షలతో దేశ శక్తి ని ప్రపంచానికి చాటారన్నారు. కార్గిల్ యుద్ధం ద్వారా శత్రువులకి తిరుగులేని సమాధానం చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జయలక్ష్మి, స్టేట్ కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గురు, ప్రొద్దుటూరు అర్బన్-1 టౌన్ ప్రెసిడెంట్ వంకధార నరేంద్ర రావు , ప్రొద్దుటూరు అర్బన్-2 టౌన్ ప్రెసిడెంట్ పాలెం రెడ్డి కిరణ్, రాజుపాలెం మండలం ప్రెసిడెంట్ ముల్లా అస్మద్, ప్రొద్దుటూరు రూరల్ ప్రెసిడెంట్ గోపిరెడ్డి మురళి రెడ్డి, ఓబీసీ జిల్లా కార్యదర్శి వెంకట నాయుడు, రవిశంకర్, చెన్న మోహన్ పాల్గొన్నారు.

## వి.కొత్తపల్లి, దుగ్గన్న గారి పల్లి లో వైకాపా సంస్థాగత నిర్మాణ కమిటీల ఏర్పాటు

### రాబోయే కాలంలో కమిటీ సభ్యులే కీలక పాత్ర...వైకాపా రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ,కన్వీనర్, జడ్పీటీసీ,ఎంపీపీ



**వేముల మేజర్‌న్యూస్ :** వేముల మండలం లోని స్థానిక వి.కొత్తపల్లి,దుగ్గన్నగారిపల్లి గ్రామపంచాయతీ లలో గురువారం మధ్యాహ్నం వైకాపా సంస్థాగత నిర్మాణ కమిటీల ఏర్పాటు కు వైయస్ఆర్సీపీ రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ వజ్ర భాస్కర్ రెడ్డి, వైకాపా మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబశివరెడ్డి,వేముల జడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,వైస్ ఎంపీపీ చందా మల్ రెడ్డి,సర్పంచ్ చెన్నారెడ్డి, శ్రీనివాసులు ఆధ్వర్యం లో కమిటీల నిర్మాణం చేపట్టారు.వి.కొత్తపల్లి,దుగ్గన్నగారిపల్లి లో గ్రామస్థులతో కలసి రచ్చబండ నిర్వహించి వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానులు తో కమిటీలు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచే వైసిపి పార్టీని మరింత పటిష్టం గా సంస్థాగతంగా బలోపేతం చేయాలని పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి,ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామకమిటీల నియామక కార్యక్రమం జరుగుతోందన్నారు. పార్టీలో కోవర్టులకు తావు లేదు అని అలాంటి వారిని గుర్తించాలని అన్నారు.పార్టీ కి విధేయులు పార్టీ కోసం కష్ట పడ్డ వారికి కమిటీ లో సముచిత స్థానం కల్పించాలని అన్నారు.పార్టీ కోసం కష్టపడి పనిచేసిన, పనిచేస్తున్న కార్యకర్తలకు సరైన గుర్తింపు ఇవ్వాలనే లక్ష్యంతో జగనన్న ఉన్నారని భవిష్యత్ లో కమిటీ సభ్యులకు అన్ని విధాలుగా ప్రాధాన్యత ఉంటుందని ప్రజలకు మేలు చేయడమే ధ్యేయంగా పార్టీ పనిచేస్తుందన్నారు. కమిటీల ద్వారా కూటమి ప్రభుత్వం అరాచకాలను ఎండకడదాం అని,జగన్ అన్న ను మళ్ళీ ముఖ్యమంత్రి నీ చేద్దాం అని అన్నారు.ఎన్నికలు ఎప్పుడు జరిగినా కూడా వచ్చేది మన ప్రభుత్వమేనని జగనన్న 2.0 ద్వారా ప్రతి కార్యకర్తకు న్యాయం అందించే దిశగా చర్యలు తీసుకుంటారు అని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి వైసిపి పార్టీని గెలిపించాలని కోరారు. ఎన్నికలలో గెలిచి వైసీపీ సత్తా చాటాలన్నారు ప్రజలకు కార్యకర్తలకు ఏ ఇబ్బంది కలిగిన మీరు అర్ధరాత్రి ఫోన్ చేసినా సమస్యకు స్పందించి పరిస్కరిస్తాము అని అన్నారు.ఈ కార్యక్రమం లో చందా మల్ రెడ్డి,పి.భాస్కర్ రెడ్డి,మాజీ సర్పంచ్ గంగరాజు,మాజీ వైస్ సర్పంచ్ రాఘవ రెడ్డి,సాంబశివ రెడ్డి,మధు సుధన్ రెడ్డి,ఆంజనేయ రెడ్డి,వేమ నారాయణ రెడ్డి,బ్రహ్మానంద రెడ్డి,లక్ష్మీరెడ్డి,ఈశ్వర్ రెడ్డి,సుబ్బారెడ్డి, రమణ రెడ్డి,గంగిరెడ్డి, రామిరెడ్డి,రాజు, మహేష్,చిన్నోడు, లింగారెడ్డి,నారాయణ రెడ్డి, మల్లిఖార్జున రెడ్డి,నారాయణ,చిన్న కృష్ణ రెడ్డి, ఐటీ విభాగం సుభాష్ రెడ్డి,సోషల్ మీడియా సోహైల్,మదన మోహన్ రెడ్డికడప జిల్లా యువజన విభాగం కార్యవర్గ సభ్యులు చల్లా సునీల్ కుమార్, నాయకులు కార్యకర్తలు అభిమానులు కొత్తగా ఎన్నుకున్న కమిటీ సభ్యులు ఉన్నారు.

## గుర్తింపు బాధ్యతను మరింతగా పెంచుతుంది

**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** వివిధ రంగాల్లో మనం నిర్వర్తించే విధుల్లో ప్రత్యేక శ్రద్ధ, నిబద్ధతతో పనిచేస్తే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుంది. ఆ గుర్తింపు ద్వారా లభించే పురస్కారాలు, అవార్డులు మన భాధ్యతను మరింతగా పెంచుతాయని కార్యక్రమంలో మాట్లాడిన వక్తలు అభిప్రాయపడ్డారు. చింతకొమ్మదిన్నె మండలం అజాద్ నగర్‌కి చెందిన ఉర్దూ పాఠశాల ఉపాధ్యాయులు మహమ్మద్ మున్నిన్ గారు జీవన సఫల్య పురస్కారం పొందిన సందర్భంగా యూ టీ యఫ్ భవన్‌లో అభినందన సభను యూ టీ యఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంలో లక్ష్మీ రాజు మాట్లాడుతూ "విద్యా రంగానికి, విద్యాభివృద్ధికి విశేష కృషి చేసిన వారికి లభించే జీవన సఫల్య పురస్కారం ఒక గౌరవ ప్రతీక. మునీమ్ సేవలు ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలుస్తాయి" అన్నారు. జీవన సఫల్య పురస్కారాన్ని మహమ్మద్ మునీమ్ కి వరించడం ఎంతో గౌరవకరమని, ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని కార్యక్రమంలో పాల్గొన్నవారు పేర్కొన్నారు.ఉపాధ్యాయుడిగా తన సేవా కాలంలో పాఠశాలను అప్‌గ్రేడ్ చేసి హైస్కూల్ స్థాయికి తీసుకురావడం, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు పెంచడం, ఉపాధ్యాయుల సంఖ్యను పెంపొందించడం వంటి అంశాలలో మునీమ్ చేసిన కృషి విశేషమని వారు తెలిపారు. యూ టీ యఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పలం మహేష్ బాబు మాట్లాడుతూ "మునీమ్ అంకితభావంతో విద్యా విధానాలను అమలు చేసి, పాఠశాల అభివృద్ధికి ఆదర్శంగా పనిచేశారు. ఆయనకు లభించిన అవార్డులు ఆయన సేవలకు నిదర్శనం" అని అన్నారు. కార్యక్రమంలో యూ టీ యఫ్ నాయకులు ఏ. జాజే, అహ్మద్, చంద్రశేఖర్, జిలాని, అబ్దుల్ కలాం, ఇరాని, హరి బాబు తదితరులు పాల్గొన్నారు.




## బద్వేల్17 వ వార్డు లో వైసీపీ పార్టీ వార్డు స్థాయి కమిటీల ఏర్పాటుకు సమావేశాలు

### పట్టణాధ్యక్షులు సుందర రామిరెడ్డి - వార్డు ఇంచార్జి ఏరియా కన్వీనర్ దుద్దుకూరు సత్యనారాయణ

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు వార్డు స్థాయి కమిటీల ఏర్పాటు సమావేశాన్ని 17 వ వార్డు లో పట్టణాధ్యక్షులు సుందర రామిరెడ్డి అధ్యక్షతన వార్డు ఇంచార్జి ఏరియా కన్వీనర్ దుద్దుకూరు సత్యనారాయణ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ అవసరమైన కమిటీలు గ్రామస్థాయి నుంచే బలోపేతం చేయాలనే దృష్టితో పార్టీ అధ్యక్షుడు వై.ఎస్. జగన్ నిర్ణయం తీసుకున్నారని నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాష్ట్రంలో కమిటీ నిర్మాణ ప్రక్రియను తొలిసారిగా కడప పార్లమెంట్ పరిధిలోని బద్వేలు నియోజకవర్గంలో ప్రారంభించడం గర్వకారణమని తెలిపారు. ఏర్పాటు చేసే కమిటీలు రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని ఆశిస్తూ, ఈ నెల 15వ తేదీలోపు అన్ని కమిటీలను ప్రకటించాలని ఆదేశించిన విషయాన్ని తెలియజేశారు.ప్రతి గ్రామంలో పార్టీ అభిమానులు, చురుకైన కార్యకర్తలను గుర్తించి కమిటీల్లో చేర్చాలని సూచించారు. ఈ కమిటీల వివరాలు నేరుగా జగనన్న డాష్‌బోర్డ్‌కు లింక్ అవుతాయని, సంక్రాంతికల్లా పార్టీ గుర్తింపు కార్డులు జారీ చేయనున్నట్లు వెల్లడించారు. కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. జగనన్నను ముఖ్యమంత్రిగా చేసే వరకు కార్యకర్తలు అవిశ్రాంతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. జగనన్న 2.0లో కార్యకర్తలే పరిపాలనలో కేంద్రబిందువుగా ఉంటారని, రాబోయేది జగనన్న ప్రభుత్వమే అని నమ్మకంగా చెప్పారు. మరోవైపు 18 నెలల కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేసి ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని విమర్శించారు. పేదల పక్షాన పోరాటాలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తోటా నాగేశ్వర రావు గారు, వైఎస్సార్సీపీ సీనియర్ నాయకుడు వెంకటేశ్వర్లు(బుజ్జి), కౌన్సిలర్ రెడ్డెయ్య, వార్డు ముఖ్య నాయకులు %ా ఎ% నరసింహులు, బ్రహ్మయ్య, జగన్నాథం నాగేంద్ర, బలంజనేయులు, నాగేంద్ర, వెంకటయ్య, బాబు, రమణయ్య, శంకరయ్య, పెద్దన్న, కిట్టయ్య,ఓబులయ్య, పలువురు ప్రజాప్రతినిధులు, వార్డు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రేపు అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్‌లో శ్రీనివాస కళ్యాణం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ క్రీడా మైదానంలో శనివారం తిరుమల తిరుపతి దేవస్థానం పర్యవేక్షణలో గోవిందమాల భక్తబృందం ఆధ్వర్యంలో శ్రీనివాస కళ్యాణం, శోభాయాత్ర నిర్వహిస్తున్నామని గోవిందమాల దీక్షదారులు తెలిపారు. గురువారం స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 2022లో తాము శ్రీవారి కళ్యాణోత్సవం నిర్వహించామని, 3 సంవత్సరాల తరువాత ప్రస్తుతం శనివారం కూడా వెంకటేశ్వర కళ్యాణం నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ సందర్భంగా ఉదయం 9 గంటలకు స్వామివారు పట్టణానికి చేరుకుంటారని ఈ సందర్భంగా ఆర్టీసీ బస్టాండు నుంచి మంగళవాయిద్యాలు, చక్కభజన, కోలాటం, కళాబృందాల ప్రదర్శనలతో అంగరంగ వైభవంగా శోభాయాత్ర మున్సిపల్ హైస్కూల్ వరకు జరుగుతుందన్నారు. సాయంత్రం 5 గంటల నుంచి 8 గంటలలోపు శ్రీదేవిభూదేవి సమేత వేంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవం టీటీడీ వేదపండితులు, అర్చక స్వాముల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. అలాగే టీటీడీ కళాకారులతో అన్నమాచార్య కీర్తనల ఆలాపన ఉంటుందని తెలిపారు. కళ్యాణోత్సవం అనంతరం 10వేల మంది పైగా భక్తులకు అన్నప్రసాద వినియోగం ఉంటుందని ఇందుకోసం 20 కౌంటర్లను ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామి, అమ్మవార్లను దర్శించి తీర్థప్రసాదాలను స్వీకరించాలని గోవిందమాల దీక్షదారులు కోరారు.

# నేడు సిపిఐ ఆధ్వర్యంలో సదస్సు



**పొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** సిపిఐ శత జయంతి ఉత్సవాలలో భాగంగా నేడు పట్టణంలో సదస్సు నిర్వహిస్తున్నామని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.రామయ్య తెలిపారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక ఇంటర్ నేషనల్ ఫంక్షన్ హాల్లో శు క్రవారం ఉదయం 10.30 గంటలకు భారత కమ్యూనిస్టు పార్టీ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ఈ సదస్సు నిర్వహిస్తున్నామని వివరించారు. భారత కమ్యూనిష్టు పార్టీ 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిందన్నారు. స్వాతంత్ర్య పోరాటంతో పాటు కార్మికుల, ప్రజల, రైతుల, బడుగుబలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాటాలు చేసిందన్నారు. శతజయంతి ఉత్సవాల్లో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజ, ప్రధాన కార్యదర్శి జి.ఈశ్వరయ్య, కార్యవర్గ సభ్యులు హరనాథరెడ్డి. ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కాశీం తదితరులు పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో ప్రజలు పాల్గొనాలని కోరారు. సమావేశంలో సీపీఐ పట్టణ కార్యదర్శి సుబ్బరాయుడు, సమితి సభ్యులు హరి, పీటర్ తదితరులు పాల్గొన్నారు.

## కడప మేయర్‌ని కలిసిన వైసిపి నేతలు



**వేంపల్లె మేజర్‌న్యూస్:** కడప మేయర్ గా ఎన్నికైన పాకా సురేష్ ని వేంపల్లెకు చెందిన వైఎస్ఆర్సీపి నేతలు కలిశారు. గురువారం కడప నగరంలోని మేయర్ ఛాంబర్ లో వైసిపి కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, ఉపాధ్యక్షుడు మునీర్ బాషా లు మేయర్ పాకా సురేష్ ని గజమాల, శాలువతో ఘనంగా సత్కరించారు. అనంతరం అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. తన పదవి బాధ్యత పట్ల అంకిత భావం కలిగి ప్రజలకు సేవలు అందించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు చంద్రశేఖర్ రెడ్డి, కార్యకర్తలు గోపి, రఫీ, డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

**ప్రజా దర్బార్‌లో 150కి పైగా అర్జీలు - వెంటనే స్పందన**

**వల్లూరు సచివాలయ సిబ్బందిపై రాంగ్ అప్డేట్స్‌కి - చర్యలకు ఆదేశాలు**

**అర్జీలతో వచ్చిన ప్రజలను ఆప్యాయంగా పలకరింపు**

**ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి..**






వల్లూరు మేజర్‌న్యూస్ :మండల పరిధిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌కు ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చి తమ సమస్యలను కమలాపురం శాసనసభ్యుడు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డికి తెలియజేశారు, ప్రజలు అర్జీలు చేతబట్టి వచ్చిన ప్రతీ ఒక్కరినీ ఎమ్మెల్యే ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలను ఓపికగా విన్నారు, అక్కడికక్కడే పరిష్కరించదగిన అంశాలను వెంటనే పరిష్కరించగా మిగతా అంశాలను అత్యంత వేగంగా పరిష్కరించేందుకు సంబంధిత ఉన్నతాధికారులను తక్షణం ఆదేశించారు, హౌసింగ్, పెన్షన్లు, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి ప్రతి అర్హుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు, ప్రభుత్వ పథకాలు ప్రజల దాకా పూర్తిగా చేరేందుకు అధికారులు ప్రజలతో మరింత ఆప్యాయంగా, మరింత బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు, వల్లూరు సచివాలయంలో ప్రజలకు తప్పుదోవ పట్టించే రాంగ్ అప్డేట్స్ ఇస్తున్నారన్న ఫిర్యాదుల నేపథ్యంలో అక్కడి డిజిటల్ అసిస్టెంట్ మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లపై తగిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు, ప్రజల కోసం చిత్తశుద్ధితో పనిచేసే అధికారులను ప్రశంసిస్తూ అలసత్వం వహించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమన్నారు, ప్రజలకు సేవ చేయడం తమకు బాధ్యత మాత్రమే కాకుండా వాగ్దానం కూడా అని పేర్కొన్న ఎమ్మెల్యే ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ త్వరిత చర్యలు తీసుకుంటామని భరోసానిచ్చారు, ప్రజల నుండి వచ్చిన 150కి పైగా అర్జీలు నమోదు కాగా వాటిని పూర్తిస్థాయిలో పరిశీలించి ఎవరూ అన్యాయంకు గురికాకుండా చూసుకుంటామని వెల్లడించారు, ప్రజలు ఈ ప్రజా దర్బార్లో ఇచ్చిన స్పందన తమకు సేవా సంకల్పాన్ని మరింత బలపరిచిందని పేర్కొన్నారు, ప్రతి ఒక్కరికి సంక్షేమ అందిస్తూ ప్రజలకు అండగా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమని మీకు ఎప్పటికీ మేము అండగా ఉంటామని ప్రజలకు సేవ చేయడమే మా ధ్యేయమన్నారు, టీడీపీ మండల అధ్యక్షుడు, సొసైటీ చైర్మన్ లేబాక నాగేశ్వర్ రెడ్డి, తహసీల్దార్ శ్రీవాణి, ఎంపీడీవో రఘురాం, డిప్యూటీ ఎంపీడీవో శ్రీధర్, పంచాయతీరాజ్ ఏఈ ప్రశాంత్, మండల వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్ రెడ్డి, ఎలక్ట్రికల్ ఏఈ లావణ్య, ఏపీఎం యామిని పూర్ణిమ, ఏపీవో సుధారాణి, హౌసింగ్ ఏఈ లక్ష్మి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సుమలత, అంగన్వాడి సూపర్వైజర్స్ లు రాశమ్మ, పార్వతి, వెలుగు సీసీలు, ఉపాధి సిబ్బంది ప్రజలు కార్యక్రమంలో పాల్గొన్నారు..

# ప్రజా సేవకే రాజకీయాల్లో...

**- వలసలపై ఓర్వలేక తనపై నిరాధర ఆరోపణ**
**- చూస్తూ ఊరుకోం.. లీగల్ చర్యలు తప్పవు**
**- టిడిపి నేత రఘునాథ్ రెడ్డి**



**వేంపల్లె మేజర్‌న్యూస్:** వ్యవసాయ కుటుంబ నుంచి వచ్చి రైతు బిడ్డగా వ్యవసాయం చేసుకుంటూ మరోవైపు ప్రజా సేవ చేసేందుకు రాజకీయాల్లో వచ్చినట్లు తెలుగుదేశం పార్టీ వేంపల్లె మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాస్తవాలు తెలుసుకో కుండా తనపై అసత్య వార్తలు రాస్తే సహించేది లేదన్నారు. వీటిపై చూస్తూ ఊరుకోమని, లీగల్ గా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రముఖ ఓ పత్రికలో ఎలాంటి ఆధారాలు లేకుండానే భూ కబ్జాకు పాల్పడినట్లు తనపై విష ప్రచారం చేసే ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. తను ఎక్కడా భూ కబ్జాలకు పాల్పడలేదని, ప్రజా సేవకే రాజకీయాల్లో ఉన్నామే తప్ప, అక్రమార్జన కోసం కాదన్నారు. అలాగే పంచాయతీలు చేసి డబ్బులు సంపాదిస్తున్నాని ఆరోపణలపై ఆయన ఖండిస్తూ ఇది నిజం కాదని, తనకు ఎలాంటి ఫ్యాక్టరీలు, బినామీలు లేవని స్పష్టత ఇచ్చారు. తమ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమం పట్ల సామాన్య ప్రజలు, వైఎస్ఆర్సీపి శ్రేణులు టిడిపిలోకి వలసలు వస్తున్నారని, దీంతో ఇది చూసి ఓర్వలేక, కొందరు గిట్టని వారు తనపై నిరాధర ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. తమ కార్యకర్తల కోసం ఎంత దూరమైన వెళ్తామన్నారు. వాస్తవాలు తెలుసుకో కుండా అసత్యాలు రాస్తే న్యాయపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రామమునిరెడ్డి, సీనియర్ నేత మహమ్మద్ షబ్బీర్, పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, ప్రధాన కార్యదర్శి బాలకృష్ణారెడ్డి, నాయకులు డక్కారమేష్, జబిబుల్లా, ఫయాజ్, యాసిన్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# వెలిదండ్ల హైస్కూల్లో విద్యార్థులకు అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు



లింగాల మేజర్ న్యూస్ :- లింగాల మండలంలోని వెల్లిదండ్ల జిల్లా ఉన్నత పాఠశాలలో అవేర్నెస్ ప్రోగ్రాం ఎస్సై జగదీశ్వర్ రెడ్డి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు ప్రతి ఒక్కరు ఇష్టపడి, కష్టపడి, చదవాలి మీ తల్లిదండ్రులు మిమ్మల్ని కష్టపడి చదివిస్తూ మీరు ఎంతో ఉన్నత స్థాయికి ఎదగాలని వారు మీ మీద ఎన్నో ఆశలు కలిగి ఉంటారు. ఈ ఆశలు నిరాశలు చేయవద్దు అని అన్నారు. అలాగే తరచూ ఎక్కువ మొబైల్స్ వాడవద్దు మీరు మొబైల్ వాడడం వల్ల కంటి చూపుతో పాటు మరెన్నో ప్రయోజనాలు కోల్పోయేవారు అవుతారని ఆయన విద్యార్థులకు వివరించారు. అలాగే విద్యార్థులలో భద్రత మరియు బాధ్యతాయుతమైన ప్రవర్తనపై అవగాహన పెంచడానికి పోలీసులు తరచుగా పాఠశాలలు మరియు కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తుంటామని ఆయన అన్నారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు మరియు సోషల్ మీడియా భద్రత వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే మీ మొబైల్ లో అనుమానాస్పద లింక్‌లను క్లిక్ చేయవద్దని మరియు వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దని సలహాలు విద్యార్థులకు ఆయన వివరించారు. విద్యార్థులు డ్రగ్స్ వాడకం వల్ల కలిగే హానికరమైన ప్రభావాలపై కూడా అవగాహన వారికీ వివరించారు. అలాగే విద్యార్థులు ట్రాఫిక్ నియమాల గురించి విద్యార్థులకు అయన వివరించారు. ప్రతి ఒక్కరు 18 సంవత్సరాలు పైబడిన అంతవరకు వెహికల్స్ నడపవద్దని విద్యార్థులకు వివరించారు. మహిళలకు విద్యార్థినిలకు మీకు ప్రత్యేక చట్టాలు ఉన్నాయని కావున మిమ్మల్ని ఎవరైనా వేధించిన దుర్భాషలాడిన తమ దృష్టికి తీసుకురావచ్చని లేదంటే మీరు ఏమైనా ఆపద సమయంలో ఉన్న వెంటనే 112, 181, 1930, 100, ఈ నెంబర్లకి కాల్ చేయవచ్చని లేదంటే మన లింగాల పోలీస్ స్టేషన్ నెంబర్ 9121100551 కాల్ చేయవచ్చని విద్యార్థినిలకు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, మరియు పోలీస్ సిబ్బంది,విద్యార్థినీ, విద్యార్థులు,పాల్గొన్నారు.

## మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరం

**రాష్ట్రస్థాయి హాకీ విజేత కడప, రన్నర్‌గా విశాఖపట్నం**



పులివెందుల, మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణంలోని ధ్యాన్‌చంద్ క్రీడ మైదానంలో గత మూడు రోజులుగా జరిగిన రాష్ట్రస్థాయి హాకీ పోటీలు రసవత్తరంగా జరిగాయి. అండర్ 17 హాకీ ఫైనల్ మ్యాచ్లో కడప జట్టు విశాఖపట్నం జిల్లా జట్టు తలపడ్డాయి మ్యాచ్లో విన్నర్‌గా కడప జిల్లా జట్టు రన్నర్‌గా విశాఖపట్నం జిల్లా జట్టు నిలిచాయి మూడో స్థానంలో పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన జట్టు నిలిచాయి. సందర్భంగా గెలుపొందిన విన్నర్ రన్నర్ విజేతలకు ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొనే యువత ప్రతిభకు ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందిస్తామన్నారు క్రీడాకారులు సమానంగా చూడాలన్నారు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి మన రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. క్రీడలు కూడా మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయన్నారు కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి ప్రవీణ్ కిరణ్ రాకేష్ బాబు విక్టరీ కొండారెడ్డి విజయ ప్రసాద్ రెడ్డి రమేష్ బాబు రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా అభిమానిని పరామర్శించిన నాగార్జున రెడ్డి



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల మండలం చల్లగిరిగెల గ్రామపంచాయతీ పరిధిలోని కృష్ణంపల్లి గ్రామానికి చెందిన గోపవరం గురువిరెడ్డినీ మాజీ ప్రభుత్వ సలహాదారులు నాగార్జున రెడ్డి గురువారం పరామర్శించారు. మాజీ నీటి సంఘం అధ్యక్షులుగా గురువిరెడ్డి దాదాపు పది సంవత్సరాలు చేశారని తెలిపారు. ప్రస్తుతం అతనికి పక్షవాతం (కాలు, చేయి) వచ్చినందున ఇంటికే పరిమితమైన విషయం తెలుసుకున్న నాగార్జునరెడ్డి అతనిని పరామర్శించి ధైర్యంగా ఉండాలని తెలిపారు. అనంతరం నాగార్జున రెడ్డి మాట్లాడుతూ గురువిరెడ్డి గత 30 సంవత్సరాలుగా చల్లగిరిగెల గ్రామపంచాయతీలో ఒక బలమైన నాయకునిగా కాంగ్రెస్ పార్టీలోనూ మరియు వైసీపీ ఆవిర్భావం నుంచి పార్టీకి తన శాయశక్తుల పని చేశారని పేర్కొన్నారు. వైయస్ కుటుంబంపై ఉన్న అభిమానంతో ఆరోగ్యం సహకరించకపోయినను తన దగ్గరికి వచ్చిన వారికి వైకాపా పార్టీకి సపోర్ట్ చేయాలని చెప్పడం గమనార్హం. తనకు మంచి మిత్రుడు అని ఆయన మళ్లీ ఆరోగ్యపరంగా కోలుకొని క్రియాశీల రాజకీయాల్లో కొనసాగాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నట్లు నాగర్జున రెడ్డి అన్నారు. ఆయన వెంట మండల ఉపాధ్యక్షులు చెన్ను రాజశేఖర్, ముసల్ రెడ్డి పల్లె మాజీ సర్పంచ్ డాక్టర్ బాబు, కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

## సంస్థాగత కమిటీలతో పార్టీ అభివృద్ధికి కృషి చేయండి

**సంస్థాగత కమిటీల రాష్ట్ర కోఆర్డినేటర్ వజ్ర భాస్కర్ రెడ్డి**



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్సీపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి సూచనల మేరకు ఏర్పాటైన సంస్థాగత కమిటీల ద్వారా పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆ కమీటీల రాష్ట్ర కోఆర్డినేటర్ వజ్ర భాస్కర్ అన్నారు. గురువారం వైసిపి కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డితో కలిసి స్థానిక రాజీవ్ నగర్ కాలనీలో ఆయా విభాగాల్లో సంస్థాగత కమిటీలను ఏర్పాటు చేశారు. అలాగే కమీటీల ఏర్పాటు, దీని ప్రధాన ఉద్దేశ లక్ష్యాలను వెల్లడించారు. ప్రతి ఒక్కరూ కలిసి కట్టుగా ముందుకెళ్లి, పార్టీ క్రియాశీలక విధి విధానాలు తదితర అంశాలపై పటిష్టంగా అమలు చేయాలని కోరారు. పార్టీకి పని చేసిన ప్రతి ఒక్కరిని అధిష్టానం అండగా ఉంటుందని భరోసానిచ్చారు. నియామక కమిటీలో తమకు ఇచ్చిన పదవుల్లో బాధ్యతతో పని చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేత రామచంద్రారెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నిసార్ బాషా, మండల ఉపాధ్య క్షుడు మునీర్ బాషా, రవిశంకర్ గౌడ్, ఎంపిటిసిలు కటిక చంద్రశేఖర్, మణిగోపాల్ రెడ్డి, నాయకులు రవి, షామీర్, నరసింహగౌడ్, మోహన్, పవర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌బివిఆర్ ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో శ్రమదానం

**మునిసిపల్ కమిషనర్ పిలుపుమేరకు స్వచ్ఛందంగా విద్యార్థులు శ్రమదానం**






**బద్వేల్ మేజర్‌న్యూస్:** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని వాటర్ ట్యాంక్ సమీపంలో పిచ్చి మొక్కలు మరిచి ఉండడంతో మునిసిపల్ కమిషనర్ నరసింహారెడ్డి పిలుపుమేరకు ఎస్బివిఆర్ ఎన్సిసి విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ దొర స్వామి నాయుడు మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ పిలుపుమేరకు ఎన్ఎస్ఎస్ శ్రమదానం లో భాగంగా గురువారం బద్వేల్ పురపాలక సంఘం పరిది లో గల ఎన్‌జిఓ కాలనీ లోని మునిసిపల్ వాటర్ ట్యాంక్ పక్కన ఉన్న మునిసిపల్ ఓపెన్ స్పేస్ లో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను శుభ్రపరిచారు. గత కొద్ది సంవత్సరాలుగా పిచ్చి మొక్కలతో నిండిపోయిన మున్సిపల్ స్థలాన్ని మున్సిపల్ కమిషనర్ గుర్తించి స్వచ్ఛందముగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవని పిలవగానే విద్యార్థులు తమ వంతు బాధ్యత తీసుకొని పిచ్చి మొక్కలు తొలగించడం పట్ల స్థానికులు విద్యార్థులను అభినందించారు. ఈకార్యక్రమములో ఎస్‌విబిఆర్ డిగ్రీ కాలేజ్ విద్యార్థులు, మున్సిపల్ కమీషనర్ నరసింహా రెడ్డి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ దొర స్వామి నాయుడు, ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ రమణయ్య, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అదనపు కట్నం కొరకు వేధిస్తున్న భర్త

**భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఎస్ఐ కొండారెడ్డి**

**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** బద్వేలు పట్టణం సుమిత్ర నగర్ లో నివాసం ఉండే పోతుగంటి షహీన ను, పోరుమామిళ్ల మండలం పుల్లివీడు గ్రామానికి చెందిన ఆమె భర్త పోతుగంటి బాదుల్లా ఆమెను మానసికంగా, శారీరకంగా వేదిస్తూ మరియు అదనపు కట్నం తీసుకురమ్మని ఇబ్బందులకు గురిచేస్తున్నారని షహినా పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్ కు వచ్చి తన భర్త పై పిర్యాదు చేయగా సబ్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డి కేసు నమోదు చేశారు.

## రెడ్డి సంఘం బలోపేతానికి కృషి చేయాలి

**ఏబిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జగన్‌మోహన్ రెడ్డి,**
**జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి**



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** అఖిలభారత రెడ్డి సంఘం బలోపేతానికి కృషి చేయాలని ఆ సంఘం రాష్ట్రాధ్యక్షుడు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు మంచాల రాజశేఖర్ రెడ్డిలు వెల్లడించారు. గురువారం వేంపల్లె మండలం, నందిపల్లి గ్రామానికి చెందిన కె.వీరలింగేశ్వరరెడ్డిని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షునిగా నియమించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆయా విభాగాల్లో పదవులు పొందిన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. వీరి నాయకత్వంలో రెడ్డి యువత, మహిళలు ఐక్యంగా ముందుకెళ్లి సమాజాభివృద్ధికి తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు. రెడ్డి సమాజ ఐక్యమే తమ బలం అని, మీ సేవా ప్రయాణం విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

## లింగాల నుండి తిరుమలకు పాదయాత్ర



**లింగాల, మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలోని లింగాల గ్రామం నుంచి శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధి అయినటువంటి తిరుమలకు గురువారం పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రలో లింగాల గ్రామ భక్తులతో పాటు కర్ణ పాపయ్యపల్లి, గుణకణపల్లి ,పెద్ద కుడాల, తదితర గ్రామాల నుంచి సుమారు 30 మంది దాకా బయలుదేరడం జరిగింది. పాదయాత్ర ఆర్గనైజర్ అలవలపాటి శివరామకృష్ణారెడ్డి, భక్తుడు మాట్లాడుతూ మేము ప్రతి సంవత్సరం తిరుమలకు పాదయాత్ర నిర్వహిస్తామని ఈ పాదయాత్ర నిర్వహించడం వల్ల మాకు మా కుటుంబ సభ్యులకు మా గ్రామాలకు ఎటువంటి ఇబ్బందులు కలవకుండా ఎల్లవేళలా ఆ గోవిందుడు కాపాడుతాడని మాకు ఒక నమ్మకం ఉందని అన్నారు. అలాగే వర్షాలు బాగా కృషి పంటలు బాగా పండాలని ఆ శ్రీనివాసుని వేడుకుంటూ పాదయాత్రకు ప్రతి సంవత్సరం నిర్వహిస్తామని భక్తులు అన్నారు. అలాగే ఈ పాదయాత్రకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా దిగ్విజయంగా పాదయాత్ర పూర్తి కావాలని భక్తులు కోరుకుంటూ పాదయాత్ర మొదలుపెట్టారు.

## మండల అధికారులు లేకపోతే సమస్యలు తీర్చేదేవరు

**సర్వసభ్య సమావేశానికి అధికారుల గైర్హాజరుపై సభ్యుల ఆగ్రహం**



**చాపాడు మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని ప్రధాన అధికారులు సర్వసభ్య సమావేశానికి హాజరు కాకపోతే ప్రజల సమస్యలు, పంచాయతీ సమస్యలు తీరేది ఎట్ల అని సమావేశానికి హాజరైన ఎంపీటీసీలు, సర్పంచులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం చాపాడు మండలంలోని మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారి కార్యాలయంలోని సభ భవనంలో మండల అధ్యక్షులు తెలిదెల లక్ష్మయ్య ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ మండల పరిధిలో నెలల తరబడి పెండింగ్లో ఉన్న విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. 18 నెలలుగా రెగ్యులర్ ఎలక్ట్రికల్ ఏ.ఈ లేకపోవడంతో చాలావరకు పనులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. మూడు నెలలకు ఒకసారి జరిగే సర్వసభ్య సమావేశానికి అధికారులు గైర్హాజరు అవుతున్నారని సభ్యులు మండిపడ్డారు. తహశీల్దార్ రమాకుమారి కార్యాలయంలో అందుబాటులో ఉండి కూడా సమావేశానికి రాకపోవడమేమిటని సభ్యులు ప్రశ్నించారు. రెవిన్యూ సమస్యలు అధికంగా ఉన్నాయని సమస్యలు ఎవరికి చెప్పాలని సభ్యులు పేర్కొన్నారు. సమావేశానికి గర్హాజరైన మండల స్థాయి అధికారులకు నోటీసులు జారీ చేయాలని సభ్యులు తీర్మానం చేశారు. టి.ఓ పల్లె సర్పంచ్ మునీంద్ర మాట్లాడుతూ గ్రామపంచాయతీలో సొంత నిధులు ఉపయోగించి పనులు చేపడితే బిల్లులు మంజూరు చేయడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. కెసి కెనాల్ ఏ.ఈ గురు మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఎగువ ప్రాంతాల్లో రెండవ పంటకు సరిపడే నీరు అందుబాటులో ఉన్నప్పటికీ తుంగభద్ర డ్యాం గేట్ల మరమత్తుల కార ణంగా నీటిని సరఫరా చేయలేని పరిస్థితి ఉందన్నారు. రైతులు ఈ ఏడాది కేవలం ఆరుతడి పంటలు మాత్రమే సాగు చేసుకోవాలని తెలిపారు. మార్చి 31 వరకు విడతలవారీగా నీటిని విడుదల చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీరకిషోర్, ఉప ఎంపిపి ఎస్.ఆర్ బాల నరసిం హారెడ్డి, డిప్యూటీ ఎంపీడీఓ హరినాథ్, ఏ.ఓ దేవి పద్మలత, ఎంఈఓ రవిశంకర్, పి.ఆర్ ఏ.ఈ చంద్రమౌళి, పశువైద్యాధికారి సుదర్శన్ రెడ్డి, ఉపాధి ఏపీవో జగదీశ్వర్ రెడ్డి, హౌసింగ్ ఏ.ఈ వెంకటేశ్వర్లు, సర్పం చులు, ఎంపీటీసీలు, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన శ్రీనివాసరెడ్డి



**కడప రూరల్, మేజర్‌న్యూస్:** క్రిస్మస్ 2025 పురస్కరించు కొని ఎస్ ఆర్ మిట్టా యూత్ ఆధ్వర్యంలో కడప పోలీస్ గ్రౌండ్ వేదికగా జరుగుతున్న క్రికెట్ టోర్నమెంటుకు కడప జిల్లా టిడిపి అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి గురువారం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. క్రిస్మస్ సందర్భంగా ఇటువంటి క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం చాలా మంచి విషయమని, ఇటువంటి టోర్నమెంట్లు ఇంకా మరిన్ని నిర్వహించి కడప జిల్లా నుంచి మంచి క్రీడాకారుల గా ఎదిగే అందుకు యువత కృషి చేయాలన్నారు.

## ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రావాలని రితీష్ రెడ్డికి ఆహ్వానం



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ రెడ్డినిజనసేన పార్టీ ప్రోగ్రాం కమిటీ ఛైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్ ఆంధ్ర ప్రదేశ్ పోలిస్ హౌసింగ్ కార్పొరేషన్‌చైర్మన్ ప్రమాణ స్వీకార మహోత్సవానికి రావాలంటూ స్థానిక టిడిపి కార్యాలయం నందు బద్వేల్ నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ శ్రీ.రితీష్ రెడ్డి ని కలిసి ఆహ్వాన పత్రిక ను జనసేన పార్టీ ఉమ్మడి కడప జిల్లా ప్రోగ్రాం కమిటీ కార్యదర్శి పుల్లూరు ఖలీల్ భాషా అందజేశారు ఆయన వెంట జనసేన పార్టీ సీనియర్ నాయకులు నంద కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## తాడేపల్లిలో వైయస్ జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన - మారుజోళ్ళ శ్రీనివాసులు

### వైస్ చైర్మన్ మారుజోళ్ళ శ్రీనివాసులకు – నాయకత్వ వర్గం నుంచి ప్రత్యేక మర్యాద



కమలాపురం, మేజర్‌న్యూస్ : నగర పంచాయతీ కమలాపురం వైస్ చైర్మన్ మారుజోళ్ళ శ్రీనివాసులు రెడ్డి గురువారం తాడేపల్లి కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు, అలాగే పార్టీకి కీలక నాయకుడు సజ్జల రామకృష్ణారెడ్డిని కూడా భేటీ అయ్యారు, పార్టీ కార్యక్రమాలు, స్థానిక అభివృద్ధిపై జరిగిన ఈ సమావేశంలో మారుజోళ్ళ శ్రీనివాసులు రెడ్డికి నాయకత్వ వర్గం నుంచి ప్రత్యేక అభిమానంగా స్వాగతం లభించింది, ప్రజల కోసం మరింత శ్రద్ధగా పనిచేయాలని తాను సంకల్పించుకున్నట్లు మారుజోళ్ళ శ్రీనివాసులు తెలిపారు..

## సంబటూరు ప్రసాద్ రెడ్డికి వైఎస్సార్సీపీలో కీలక పదవి



**వల్లూరు మేజర్‌న్యూస్ :** వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కమలాపురం నియోజకవర్గానికి చెందిన వైసీపీ రాష్ట్ర మాజీ హార్టికల్చర్ అడ్వైజర్ సంబటూరు ప్రసాద్ రెడ్డిని వైఎస్సార్సీపీ రాష్ట్ర పార్టీ కమిటీ సభ్యుడిగా నియమించారు, తాడేపల్లి సెంట్రల్ కార్యాలయం నుండి గురువారం అధికారిక ఆదేశాలు విడుదలయ్యాయి, ఈ నియామకం పార్టీ బలోపేతానికి దోహదం చేస్తుందని నాయకులు అభిప్రాయం, కొత్త బాధ్యతలు అప్పగించినందుకు వైఎస్ జగన్మోహన్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి, కమలాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి నరేన్ రామానుజుల రెడ్డికి సంబటూరు ప్రసాద్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు, తనకు ఇచ్చిన బాధ్యతలను పూర్తిగా నెరవేర్చుతూ ప్రజల కోసం ఎప్పుడూ అందుబాటులో ఉంటానని ప్రకటనలో తెలిపారు..

## భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వాడాలి



**వల్లూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని తప్పెట్ల గ్రామ రైతు సేవా కేంద్రంలో రైతులకు స్థానిక మండల వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం భూమి సారవంతాన్ని పెంచుటకు రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో కమలాపురం వ్యవసాయ సహాయ సంచాలకులు ఏవి నరసింహారెడ్డి మాట్లాడుతూ రైతులందరూ తప్పనిసరిగా భూసార పరీక్షలు చేపించుకోవాలని అందుకు అనుగుణంగా భూసార పరీక్ష ఫలితాలు ఆధారంగా ఎరువులు వాడకం జరగాలని విచక్షణారహితంగా ఎరువులు వాడకం ద్వారా అధిక చీడపీడలు మరియు అధిక పెట్టుబడి అవుతుందని తద్వారా రైతులకు ఆర్థిక భారం పడుతుందని భూసార పరీక్ష ఫలితాలు ఆధారంగా ఎరువులు వినియోగించాలని రైతులకు తగిన సూచనలు సలహాలు ఇచ్చారు అదేవిధంగా ఈ కార్యక్రమంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం భూసార పరీక్ష ఫలితాలు చేయించుకుని రైతులకు భూసార పరీక్షా ఫలితాలు ఆధారంగా జింక్ లోపం ఉన్న రైతులను గుర్తించి వారికి ఉచితంగా జింక్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగిందని అదేవిధంగా రైతులందరూ తప్పనిసరిగా భూసారాన్ని పెంచే దిశగా అవగాహన కలిగి ఉండాలని ఆయన రైతులను ఉద్దేశించి తెలిపారు ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రాల సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు

## ప్రభుత్వం విఆర్ఏలకు వెంటనే పేస్కేల్ ఇవ్వాలి




**అట్లూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని విఆర్ఏ లకు ప్రభుత్వం సుప్రీంకోర్టు ఆదేశాలు ప్రకారం శ్రమకు తగ్గ వేతనాన్ని వెంటనే అమలు చేయాలని రాష్ట్ర గ్రామ రెవెన్యూ సహాయకుల జాయింట్ యాక్షన్ కమిటీ జెఎసీ వైస్ చైర్మన్ నల్లిపోగు నాగేశం డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విఆర్ఏలకు ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 16వ తేదీన విజయవాడ నగరం మంగళగిరి లోని సిసిఎల్ఎ చీఫ్ కమిషర్ ప్రధాన కార్యాలయం ఎదుట రాష్ట్రంలోని సుమారు 20000 మంది విఆర్ఏలు పెద్ద ఎత్తున మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు గురువారం అట్లూరు తహాసీల్దారు కార్యాలయ ఆవరణంలో విఆర్ఏ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసియేషన్ మండల కార్యదర్శి పి రామమోహన్ అధ్యక్షతన విఆర్ఏలతో సమావేశం నిర్వహించారు అనంతరం కరపత్రాలు విడుదల చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విఆర్ఏలు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా బ్రిటిష్ కాలం నుండి నేటి వరకు రెవెన్యూ శాఖలో పనిచేస్తున్నారని తెలిపారు దాదాపు 54 శాఖలకు సంబంధించి ప్రభుత్వ విధులను ఫుల్ టైం నిర్వహిస్తున్నారని వేతనం మాత్రం తాత్కాలిక వేతనం ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్ర తరహాలో ఏపీలో కూడా విఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు అర్హులైన విఆర్ఏ లకు విఆర్ఓ, అటెండర్ వాచ్ మెన్ , డ్రైవర్, చైన్ మెన్ లు గా ప్రమోషన్ లు ఇవ్వాలని ప్రస్తుతం ఉన్న కోటాను 30 శాతం నుండి 70 శాతం వరకు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు నామినీలుగా పనిచేస్తున్న విఆర్ఏలను వెంటనే రెగ్యులర్ చేయాలని నల్లిపోగు నాగేశం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ప్రభుత్వం కొలువుదీరినప్పుటి నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రిని మొదలుకొని అధిక శాతం రాష్ట్ర మంత్రులకు , రాష్ట్రస్థాయి అధికారులకు, ఎమ్మెల్యేలకు వివిధ రూపాల్లో తమ సమస్యలను తెలియజేశామని అయినప్పటికీ కూడా విఆర్ఏల సమస్యల పైన ఇప్పటికీ స్పందించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు 8 సంవత్సరాలలో 8 రూపాయలు కూడా జీతంలో పెంపుదల చేయలేదని కేవలం 10500 రూపాయల వేతనం తో కుటుంబ పోషణ ఎలా సాధ్యమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం దృష్టికి తమ సమస్యలను తీసుకెళ్లే విధంగా రాష్ట్రంలో ఉన్న ప్రతి విఆర్ఏ 16వ తేదీన మంగళగిరి లోని సీసీఎల్ఏ ఆఫీసు ఎదుట జరిగే మహా ధర్నాకు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బత్తెన బాల నరసింహులు మాడపూరు పుల్లయ్య , ఓబయ్య , షేక్ బాషా, సాకే వెంకటేష్ , మల్లికార్జున, గురవయ్య, అరుణావతి, లక్ష్మీదేవి విఆర్ఏలు పాల్గొన్నారు

## డివిజనల్ లెవెల్ టీచర్ గేమ్స్‌లో డివిజన్ త్రో బాల్ విజేతగా జమ్మలమడుగు



**చాపాడు మేజర్‌న్యూస్ :** చాపాడు మండలం పల్లవోలు గ్రామంలోని సిబిఐటీ ప్రాంగణంలోని క్రీడా మైదానంలో గురువారం జరిగిన జమ్మలమడుగు డివిజనల్ లెవెల్ లోని 10 మండలాల మధ్య, పురుష ఉపాధ్యాయులకు క్రికెట్ మరియు మహిళా ఉపాధ్యాయులకు త్రో బాల్ ఆటలు డిప్యూటీ ఎడ్యుకేషన్ అధికారి మీనాక్షి ఆధ్వర్యంలో డివిజనల్ కోఆర్డినేటర్ చిట్టిబాబు పర్యవేక్షణలో ప్రారంభం అయ్యాయి.ఈ ఆటలల్లో క్రికెట్ లో మొదటగా రాజుపాలెం మరియు దువ్వూరు మండలాల మధ్య మ్యాచ్ జరిగగా మైలవరం మండలం గెలిచింది. మైలవరం మురళి 23 పరుగులు సాధించారు. రాజుపాలెం: 75/7 (15 ఓవర్లు) మైలవరం: 76/2 (9 ఓవర్లు) చేసింది.రెండవ మ్యాచ్ దువ్వూరు జమ్మలమడుగు మండలాల మధ్య మ్యాచ్ జరిగగా. దువ్వూరు మండలం ఘన విజయం సాధించింది. దువ్వూరు మండలంలో ఈశ్వర్ 52, సురేంద్ర 42 పరుగులు చేసి దువ్వూరు మండలం విజయంలో కీలక పాత్ర పోషించారు. దువ్వూరు: 140/4 (15 ఓవర్లు) జమ్మలమడుగు: 104/4 (15 ఓవర్లు), మధ్యాహ్న మూడో మ్యాచ్ కొండాపురం మరియు ఎర్రగుంట్ల మండలాల మధ్య మ్యాచ్ జరిగగా. ఎర్రగుంట్ల మండలం గెలిచింది. ఎర్రగుంట్ల: 15 ఓవర్లల్లో 9వికెట్ల నష్టానికి 84పరుగులు చేసింది, కొండాపురం: 12 ఓవర్లల్లో ఆడి 80పరుగులకు అల్ అవుట్ ఐనది, త్రో బాల్ విభాగంలో మొదటి మ్యాచ్ చాపాడు దువ్వూరు మండలాల మధ్య మ్యాచ్ జరిగగా. చాపాడు మండలం వరుస రెండు సెట్ లో విజయం సాధించింది. 2వ మ్యాచ్ మైలవరం జమ్మలమడుగు మండలాల మధ్య జరిగగా. ఇందులో మైలవరం మండలం గెలిచింది. 3వ మ్యాచ్ ఎర్రగుంట్ల ప్రొద్దుటూరు మండలాల మధ్య మ్యాచ్ జరిగగా. ప్రొద్దుటూరు మండలం విజయం సాధించింది. మొదటి సెమీ ఫైనల్ మ్యాచ్ మైలవరం పెద్దముడియం మండలాల మధ్య జరిగగా. మైలవరం మండలం గెలిచి ఫైనల్ కు చేరుకుంది. 2వ సెమీ ఫైనల్ మ్యాచ్ ప్రొద్దుటూరు – చాపాడు మండలాల మధ్య మ్యాచ్ జరిగగా. చాపాడు మండలం వరుస రెండు సెట్ లలో విజయం సాధించి ఫైనల్ కు చేరుకుంది. చివరగా ఫైనల్ మ్యాచ్ మైలవరం చాపాడు మండలాల మధ్య హోరాహోరీగా జరిగిన మ్యాచ్ లో మైలవరం మండలం వరుస సెట్ లలో గెలిచి జమ్మలమడుగు డివిజన్ త్రో బాల్ విజేతగా నిలిచింది.

## బాలికలకు సైబర్ నేరాల గురించి అవగాహన: ఎస్సై సుభాన్



**కలసపాడు మేజర్‌న్యూస్:** నేటి సమాజంలో బాలికలు బాలుర తో సమానంగా విద్యతో పాటు క్రీడల లో కూడా పోటీగా రాణించాలని కలసపాడు సబ్ ఇన్స్పెక్టర్ సుభాన్ కస్తూర్బా పాఠశాల విద్యార్థులకు గురువారం కలసపాడు మండలంలోని పెండ్లిమర్రి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ఆవరణలో గురువారం కలసపాడు మండలంలోని పెండ్లి మరి కస్తూరి గాంధీ బాలికల పాఠశాల ఆవరణలో సీసీటీవీ కెమెరాలు పనితీరును పరిశీలించడమైనది పరిసరాలను పరిశీ లించారు. యస్ ఐ సుభాన్ మాట్లాడుతూ బాలికలు అన్ని రంగా లలో ప్రథమ స్థానంలో నిలవాలని ఉపాధ్యాయులు బోధించే విధానంలో మీకు అర్ధం కాని విషయాన్ని వెంటనే అడిగి తెలుసుకోవాల్సిన అవస రం విద్యార్థులపైనే ఉందని విద్య బుద్ధుల తోనే మానవ జన్మ సార్ధకత చేకూరుతు ందన్నారు. తెలియజేసిన ప్రతి విషయాన్ని జ్ఞాపకం చేసుకుం టూ విద్యలో పోటీపడి నేటి సమాజంలో పురుషుల కంటే బాలికలు అన్ని రంగాల్లో ముందున్నారనే అభిప్రాయాన్నినేటి సమాజంలో నమ్మకం, కలిగించాలని, యస్. ఐ. సుభాన్ తెలిపారు. పాఠశాలలో ఉన్న బాలికలకు 112, ఈవ్, టీజింగ్ , నేటి సమాజంలో మహిళలపై జరిగే నేరాలను, సైబర్ క్రైమ్స్, జాబ్స్ ఫ్రాడ్, సోషల్ మీడియాలో ఏ రకంగా ఆడపిల్లలను, మహిళలను, ట్రాప్ చేస్తారో వివరించి వాటి ద్వారా మోసపోవద్దని విద్యార్థులకు అవగాహన కల్పించారు. పోలీసులు, డిపార్ట్ మెంట్ తరపున పూర్తి సహాయ సహకా రాలు అందిస్తామని ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే మాకు తెలియజేసి మీ సమస్యల పరిష్కారం కొరకు ప్రత్యేక దృష్టితో చర్యలు తీసుకొని మీకు రక్షణ కల్పించడమే ధ్యేయంగా మీకు ఎల్లప్పుడూ అందుబాటు లో ఉంటామని ఎస్.ఐ. సుభాన్ తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రెడ్డి జ్యోతి కస్తూరిబా గాంధీ పాఠశాల సిబ్బంది, పోలీసు సిబ్బంది, విద్యార్థినులు, పాల్గొన్నారు.

## పవన్‌వి కంటి తుడువు చర్యలే

**వేంపల్లె మేజర్‌న్యూస్:** డీసీఎం పవన్ కళ్యాణ్ వి కంటి తుడువు చర్యలే అని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. పంచాయతీ రాజ్ శాఖలో ఉద్యోగులకు పదోన్నతులు కల్పించడం, కార్యదర్శిని అభివృద్ధి అధికారిగా మార్చడం పై కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తుందన్నారు. గ్రామీణ స్థానిక ప్రభుత్వాలైన పంచాయతీలు, మండల పరిషత్, జిల్లా పరిషత్ లకు నిధులు లేక అధికారాలు లేక నీరసించి, నిర్వీర్యమై ఉన్నట్లు ఆవేదన వెలిబుచ్చారు. గ్రామ స్వరాజ్యం పట్ల చిత్తశుద్ధి ఉంటే 11వ షెడ్యూల్లోని 29 అంశాలను స్థానిక ప్రభుత్వాలకు బదలాయించాలని విజ్ఞప్తి చేశారు. వీటిని అమలు చేసినప్పుడే బాపూజీ కలలు సాకారం అవుతుందన్నారు.

